# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 2, జులై 2023 | 16 పేజీలు


## శ్రీఅష్టలక్ష్మీ ఆలయంలో జిల్లా అదనపు జడ్జి నారాయణ పూజలు



4వ పేజీలో...

# వాన చినుకే.. బంగారమాయే

మల్యాల, ప్రభాత వార్త: జూన్ నెల మొదటి వారంలోనే కాస్త ముందు వెనుక ఆరంభమయ్యే రుతుపవనాలు ఈసారి ముఖం చాటేసి ఎండాకాలాన్ని తలపించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జూన్ నెల గడిచి జూలైలో అడుగుపెట్టిన చినుకు పడితే బంగారంలా మారింది. రైతులు వానకాలం వ్యవసాయ పనులకు సమాయత్తం అయినప్పటికి వాన చినుకు పడక రైతులు దిగాలుపడుతున్నారు. దీనివల్ల ఈసారి వానాకాలం పంటలు నెల రోజులు వెనుకబడి పోయే దుస్థితి నెలకొంది.

- వానల కోసం రైతుల ఎదురుచూపులు
- దంచి కొడుతున్న ఎండలు
- ఆగమవుతున్న రైతులు
- ఉక్కపూతతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలు
- 75 శాతం పడిపోయిన వర్షపాతం

2 లో..





2 లో..

## ప్రశాంతంగా టిఎస్‌పిఎస్సీ గ్రూప్ 4 పరీక్ష

- ఉదయం పరీక్షకు హాజరైనవారు 43374, హాజరు శాతం 80.28
- మధ్యహ్నాం పరీక్షకు హాజరైనవారు 43176, హాజరు శాతం 79.93
- ఇంచార్జి జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్

కరీంనగర్ ప్రభాతవార్త: జిల్లాలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-4 పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంచార్జి జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ తెలిపారు. జిల్లాలో శనివారం జరిగిన టిఎస్పిఎస్సీ గ్రూప్-4 పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కరీంనగర్ పట్టణంలోని వివేకానంద డిగ్రీ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాలలో పరీక్ష నిర్వహణ ప్రక్రియను ఆమె పరిశిలించి హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో ఎన్‌హెచ్‌డి-1 కార్యక్రమాలు

5లో...

మంత్రి కొప్పుల ఆధ్వర్యంలో బాలామృతంపై అవగాహన



## అక్రమ వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు

2 లో..

- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్
- 113 సంతకం చేసిన చెక్కులను స్వాధీనం
- 14 బుక్, ప్రాంసరీ నోట్స్
- 6 ల్యాండ్ రిజిస్టేషన్ పేనర్స్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** జిల్లాలో అక్రమ వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్‌లు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొబడుతున్నాయని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం అనుమతులు లేకుండా అక్రమ వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారి ఇళ్లపై దాడులు నిర్వహించారు.



# వాన చినుకే బంగారమాయే

మొదటి పేజీ తరువాయి..



ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా సాధారణ వానాకాలం వర్షపాతం నమోదులో గత జూన్ నెలలో 50 నుండి 75 శాతం వర్షపాతం వెనుకబడిందని వాతావరణ శాఖ ఇప్పటికే ప్రకటించింది. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా కూడా గతంలో సాధారణ వర్షపాతం కంటే ఈసారి 75 శాతం వర్షపాతం వెనుకబడిపోయింది. దీని వల్ల రైతులు ఒక నెల రోజులు వానలు లేక వెనుకబడి పోగా, మరోవైపు ఎండాకాలం తలపించేలా ఎండలు దంచి కొడుతూ ఉక్కపోతతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. గతేడు వర్షాకాలంలో వర్షాలు సమృద్ధికి మించి అత్యధిక వర్షపాతం నమోదయి అక్టోబర్ వరకు వానలు కురిసి నేల తల్లి మురిసిపోయింది. పైగా వద్దన్నా కురిసిన ఏకధాటి వర్షాల వల్ల కూడా అనేక రోగాలు సోకి పంటలు నష్టపోగా, అత్యధిక వర్షపాతం వల్ల నీటిలో మునిగి పంటలకు తీవ్ర నష్టానికి గురయ్యారు. గత యాసంగి లో కూడా అలస్యంగా వేసిన పంటలతో పాటు అకాల వర్షాల వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. మిగిలిన పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాల్లోకి తరలిస్తే అకాల వర్షాలు రైతన్నను వెంటాడాయి. ఈ వానకాలంలో కూడా సకాలంలో వర్షాలు పడకపోవడం వల్ల రైతాంగం మళ్ళీ వానల కోసం ఎదురుచూపులు మొదలయ్యాయి. ఇప్పటికే రైతులు తమ పంట పొలాలను దుక్కు దున్నినప్పటికి, మూడు రోజులు మురిపించిన వానలు మళ్ళీ జాడ లేకుండా పోవడంతో ఎండలు ముదిరిపోయి వరి నారు కాస్త నాటుటకు ఆలస్యం అయ్యే పరిస్థితిలో నెలకొన్నాయి. ప్రభుత్వం ఒక వైపు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను వేసుకోవాలని సూచించినప్పటికి ముఖ్యంగా వరి పండించే రైతులతో పాటు కూరగాయాల సాగుపై కూడా ఈ ప్రభావం చూపుతోంది. మబ్బు, మేఘాలు వచ్చి పోవడమే తప్ప వాన కురవకపోవడం వల్ల జూలై నెలలో కూడా వేసవికాలం తలపిస్తోంది. రుతుపవనాల ఆలస్యం ఆపై మండకోడి పరిస్థితుల్లో దంచి కొడుతున్న ఎండలకు తోడు ఉక్కపోత వల్ల ప్రజలు సతమతమవుతున్నారు.

## అక్రమ వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు

మొదటి పేజీ తరువాయి..

సిరిసిల్ల వేములవాడలో అక్రమ ఫైనాన్స్, వడ్డీ వ్యాపారం చేస్తున్న వారి ఇళ్లపై జిల్లా పోలీసులు 14 టీంలుగా ఏర్పడి ఏక కాలంలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. 13,95120 నగదు, 41909250 రుపాయల విలువగల 113 చెక్కులు, 71 మంది బాధితుల సంతకం చేసిన చెక్కులు,ప్రొంసరి నోట్స్ 14.ల్యాండ్ రిజిస్ట్రేషన్ పేపర్లు 6 స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్బంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజల అవరసరాలకు అసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసులు చేసి వ్యాపారం చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని అన్నారు. ప్రజలకు తమకున్న అత్యవసర పరిస్థితి తాత్కాలిక అవసరాలకు కోసం అధిక మొత్తంలో అవసరంకు మించి వడ్డీలకు అప్పు చేసి తరువాత అప్పులు, అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడి తమ కుటుంబాలను ఇబ్బందులకు గురి చేయవద్దని అని ఎస్పి కోరారు.ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్దతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలని అన్నారు. అప్పు తీసుకోవడం ఇవ్వడం నేరం కాదని ఆర్‌బిఐ నియమ నిబంధనాలు తెలంగాణ మని లెండింగ్ చట్టంలో నిబంధనల ప్రకారం చట్ట బద్ధంగా ఎవరైన లైసెన్స్‌తో అప్పులు ఇవ్వచ్చు,తీసుకోవచ్చని కాని చట్ట విరుద్దంగా అధిక వడ్డీ రేట్లతో సామాన్యులపై దౌర్జన్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పి హెచ్చరించారు.ఈ తనిఖీలో సిఐలు అనిల్ కుమార్, ఉపేందర్,కృష్ణ కుమార్,కరుణాకర్, వెంకటేష్, ఎస్ఐ మారుతి, కిరణ్, శ్రీనివాస్, తిరుపతి,రాజు, బాలకృష్ణ, వెంకట్రాజం లక్ష్మారెడ్డి,ప్రేమదీప్, నాగరాజు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రశాంతంగా టిఎస్ పిఎస్సి

# గ్రూప్ 4 పరీక్ష

మొదటి పేజీ తరువాయి..

పరీక్ష కేంద్రాలను పరిశీలించి అభ్యర్థులు పరీక్షను రాస్తున్న విధానాన్ని పరిశీలించారు. చీఫ్ సూపరిండెంట్ గదులను పరిశీలించారు. ప్రశ్నాపత్రాలను సీసీ కెమెరాల ఎదుట తెరవాలని, మెటీరియల్ తెరిచే విధానాన్ని పూర్తిగా రికార్డ్ చేసి పంపించాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు. దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన స్క్రైబ్‌లను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-4 పరీక్ష ప్రశాంతంగా ముగిసిందన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 154 కేంద్రాలలో మొత్తం 54019 అభ్యర్థులకు గాను ఉదయం 43373 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకాగా 10645 మంది అభ్యర్థులు గైర్హాజరు అయ్యారని, 80.28 శాతం హాజరు అయ్యారని, మధ్యాహ్నం 43176 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకాగా 10843 మంది గైర్హాజరు అయ్యారని, 79.93 శాతం హాజరు అయ్యారని ఇన్చార్జి కలెక్టర్ తెలిపారు.



## ఇందిరమ్మ ఇండ్ల పేరుతో

# సొంతింటి కలను చిదిమేసిండు

కాటారం, జూలై 1, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వహయంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం పేరుతో పేదలను మోసం చేశారని. పేదోడి సొంతింటి కలను చిదిమేశారని జయశంకర్ భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ అన్నారు. శనివారం కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలు విషయాలను వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని రికార్డుల్లో మాత్రమే పేర్లు నమోదు చేసిన రియల్‌గా ఇండ్లు నిర్మించని దుస్థితి కాంగ్రెస్ పాలకులదేనన్నారు. ఎంతోమంది పేదలు తమకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు మంజూరయ్యాయని కానీ బిల్లులు మాత్రం వాళ్లకు రాలేదన్నారు. పేదల పేర్లతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేసి ఆట్టి బిల్లలను స్వాహా చేసి పెద్దపెద్ద భవంతులను నిర్మించుకున్నారని ఆరోపించారు. పేదోడి ఆశలపై బంగ్లాలు కట్టుకున్న చరిత్ర కాంగ్రెస్ పాలకులదేనని జడ్పీ చైర్‌పర్సన్ దుయ్యబట్టారు. మంథని ఎమ్మెల్యే, మాజీమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సొంత ఊరిలోనే ఇదిరమ్మ అవినీతి జరిగిందని అన్నారు. రాష్ట్రంలోనే మంథని నియోజకవర్గంలో ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అవినీతి జరిగిందన్నారు. కేవలం ఓట్ల కోసం వచ్చే నాయకులను నమ్మవద్దని, ప్రజలకు పాలకుల పనితీరుపై అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావాలన్నదే లక్ష్యమని ఈక్రమంలో తాము పంతుళ్ల అవతారం ఎతామంటూ విమర్శలు చేస్తున్నారని, ప్రజల కోసం ప్రజల్లో ఆలోచనలు రేకెత్తించేందుకు అవసరమైతే పంతుళ్లుగా మారుతామని, విద్యార్థుల్లా వింటామని వారు ఈసందర్భంగా స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో వారితో పాటు బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట జనార్దన్, బిఆర్ఎస్ డివిజన్ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, కాటారం మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, బిఆర్ఎస్ నాయకులు తులిసేగారి శంక రయ్య, పంతకాని సదువలి, గాలి సదువలి తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## రూ.38వేల విలువ సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చిట్యాల, జూలై 1, ప్రభాతవార్త

మడంలంలోని ఒడితల, దూత్‌పల్లి గ్రామాలకు చెందిన ఇద్దరు లబ్దిదారులకు మంజూరైన రూ.38వేల విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను జడ్పీటీసీ గొర్రె సాగర్, మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, వైస్ ఎంపిపి నిమ్మగడ్డ రాంబాబు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ మడికొండ రవీందర్ రావుల చేతుల మీదుగా అందజేశారు. వినూత్నంగా లబ్దిఆరుల ఇండ్లకు వెళ్లి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పులి వెంకట్, సాంభలక్ష్మీ, గ్రామ శాఖ అధ్యక్షులు రాజగోపాల్, మేదరి కృష్ణ, నాయకులు వైకుంఠం, రామ్‌చందర్, సురేష్, రాజయ్య, కుమార్, కత్తి సతీష్ గౌడ్, గుండా రవీందర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గ్రామ శాఖ అధ్యక్షునిగా నగేష్

చిట్యాల, జూలై 1, ప్రభాతవార్త



మండలంలోని గోపాలపురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా నగేష్‌ను ఏకగ్రీవంగా నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, జడ్పీటీసీ గొర్రె సాగర్‌లు తెలిపారు. ఈమేరకు శనివారం నగేష్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం సర్పంచ్ దుప్పటి రజిత-శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.నూతనంగా ఎన్నికైనా రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ రవీందర్ రావును శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు కీసర సురేష్, కాట్రేవుల కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి ఆకలి కేకలు పట్టవా..!

**- 3నెలల తరబడి ఇబ్బందుల్లో పేదల కుటుంబాలు**

**-పూర్తి కోట బియ్యం పోయడం లేదనే వాదన**

**-అధికారుల తీరుతెన్నుపై ఆకలిదారుల ఆందోళన**

**-చర్యలు చేపట్టి బియ్యం అందేలా చూడాలని సర్పంచ్ అశోక్ వెల్లడి**

కాటారం, జూలై 1, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని శంకరాంపల్లిలో గత మూడు నెలల తరబడి రేషన్ బియ్యం సక్రమంగా లేక అనేక రకాలుగా పేద, నిరుపేదలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ఈవిషయమై అనేసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకపోగా నిరసన వ్యక్తం చేస్తున్నట్లు రేషన్ బియ్యం లబ్దిదారులు ప్రకటించారు. ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా పేదల ఆకలి తీర్చేలా పౌరసరఫరాల ద్వారా రేషన్ బియ్యాన్ని అందించేలా తగు చర్యలు చేపట్టినా కానీ శంకరాంపల్లిలో మాత్రం అలాంటిదేమి కనిపించకుండా పోయింది. గతంలో రేషన్ డీలర్‌ను పక్కకు పెట్టిన సంఘటన కూడా చోటుచేసుకుందని, అయినను కూడా రేషన్ లబ్దిదారుల విషయంలో ప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహించడం పట్ల ప్రజలు ఆకలి కేకలతో శంకరాంపల్లిలో నినాదించారు. ఆకలి కడుపులతో ఏం పాలుపోక ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి దాపురించిందని ఆరోపించారు. ఈవిషయమై జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా అధికార యంత్రాంగం వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈనిరసన కార్యక్రమంలో సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, ఉపసర్పంచ్ ముక్కెర రమ్యశ్రీ-తిరుపతి, రేషన్ లబ్దిదారులు పాల్గొన్నట్లు వెల్లడించారు.

## ఢిల్లీలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై.. నేషనల్ బిసి కమీషన్‌కు.. రంగాపూర్ సర్పంచ్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామ సర్పంచ్ బింగి కర్ణాకర్ శనివారం ఢిల్లీలో నేషనల్ బిసి కమీషన్ వైస్ చైర్మన్ హంసరాజు గంగారాజును కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై ఫిర్యాదు చేసారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి రంగాపూర్ గ్రామంలో హైకోర్టు ఆధేశాల మేరకు జిల్లా కలెక్టర్, పంచాయితీ అధికారి ఆధేశాల మేరకు గ్రామ పంచాయితీ సెక్రటరి గ్రామంలో అక్రమంగా నిర్మించిన ఇంటిని పలుమార్లు నోటీసులు ఇచ్చిన కూల్చివేసిన సంఘటనలో రాజ్యాంగం హక్కుల ప్రకారం పంచాయితీ సెక్రటరి కూలగొడితే ఇటీవల రంగాపూర్ గ్రామ పర్యటనకు వచ్చిన సందర్భంగా ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి గ్రామ సర్పంచ్ బింగి కర్ణాకర్‌పై, పంచాయితీ కార్యదర్శిపై పబ్లిక్‌గా దుర్భాషలాడినాడని, అంతేకాకుండా వివిధ ఎలక్ట్రానిక్ మాధ్యమాల ఛానల్‌లలో ఇష్టానుసారంగా మాట్లాడిన అంశాలపై బిసి కమీషన్‌లో ఇచ్చిన ఫిర్యాదులో సర్పంచ్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయితీ అధికారి ఆధేశాల మేరకు రంగాపూర్ గ్రామంలో పోలీస్, ఫైర్, ఎలక్ట్రిసిటీ సిబ్బంది, పంచాయితీ రాజ్ సిబ్బంది సహాయంతో అక్రమ నిర్మాణాలు తొలగించడం రాజ్యాంగబద్దంగా జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి ఎట్ల కూలగొడతవు.. ఎట్ల చేస్తవు.. అంటూ రాజ్యాంగ హక్కులకు వ్యతిరేకంగా దుర్భాషలాడాడని సర్పంచ్



పేర్కొన్నారు. ఇదే హుజురాబాద్ మండలంలోని ధర్మారాజుపల్లిలో ఒక ఇంటిని ఇదే విధంగా కూలగొట్టాడు. ఈ విషయాన్ని ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి ఎక్కడ ప్రస్తవించలేదు. ఈ గ్రామసర్పంచ్ తన సామాజిక వర్గానికి చెందిన రెడ్డి కావడంతో బిసిలమైన మమ్ములను దుర్భాషలాడి సోషల్ మీడియా ఛానల్‌లలో తప్పుడు ప్రచారం చేస్తూ తమను వేదింపులకు గురిచేస్తున్నాడని కౌశిక్‌రెడ్డిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ బింగి కర్ణాకర్ తన ఫిర్యాదులో జాతీయ బిసి కమీషన్‌కు విజ్ఞప్తి చేసారు. ఆయన వెంట చెల్పూర్ గ్రామ సర్పంచ్ నేరేళ్ల మహేందర్ ఉన్నారు.

## హుజురాబాద్ డివిజన్‌లో.. ప్రశాంతంగా గ్రూప్-4 పరీక్షలు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా గ్రూప్-4 పరీక్షలను శనివారం హుజురాబాద్ డివిజన్‌లో అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య పరీక్షలు నిర్వహించారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలో హుజురాబాద్ పట్టణంలో ఎనిమిది పరీక్ష కేంద్రాలు, జమ్మికుంట పట్టణంలో 10 పరీక్ష కేంద్రాలను ఆర్డీవో, ఎమ్మార్వో, ఎంఈవోల పర్యవేక్షణలో కేంద్రాలను సమకూర్చి ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించారు. హుజురాబాద్‌లో 3326మంది అభ్యర్థులను ఎనిమిది కేంద్రాలలో పరీక్షలు రాసేందుకు కేటాయించగా, 2503మంది అభ్యర్థులు హాజరైనారు. 823మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరైనారు. జమ్మికుంటలో 3360మంది అభ్యర్థులను పది పరీక్ష కేంద్రాలను కేటాయించగా2407మంది హాజరూకాగా, 953మంది గైర్హాజరైనట్లు పరీక్షల నిర్వహాకులు తహసిల్దార్ బండి రాజేశ్వరి, మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్‌లు తెలిపారు. పలు కేం ద్రాలలో అభ్యర్థులు రెండు మూడు చోట్ల ఆలస్యంగా రావడంతో అధికారులు లోనికి అనుమతించలేదు. పరీక్ష కేం ద్రాల వద్ద హుజురాబాద్, జమ్మికుంట సిఐలు బి రమేష్, రమేష్‌లు 144 సెక్షన్ అమలు చేసి ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించారు. అధిక సంఖ్యలో అభ్యర్థులు గైర్హాజరం కావడం గమనార్హం.

## భీమేశ్వరాలయంలో భక్తుల రద్దీ

**వేములవాడ, ప్రభాతవార్త**



: వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి అనుబంధ ఆలయం భీమేశ్వర ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. శని త్రయోదశి సందర్భంగా ఆలయంలోని శనిదేవులకు మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుండే ఆలయంలో భక్తుల రద్దీ కనిపించింది. శనిత్రయోదశి శని దేవుళ్లకు నల్ల నువ్వుల నూనెతో అభిషేకిస్తే అంతా మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. ఈ సందర్భంగా భక్తులు నవగ్రహాలతో పాటు భీమేశ్వరస్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

## ఐదవ తేదీ మహా సంపర్క్ యాన్ సభను విజయవంతం చేయాలి

**వేములవాడ, ప్రభాతవార్త :**



ఈ నెల 5వ తేదీన మహా సంపర్క్ యాన్ సభను విజయవంతం చేయాలని జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ కోరారు. శనివారం వేములవాడ అసెంబ్లీ మండల అధ్యక్షులు మరియు జిల్లా పదాధికారుల సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ కార్యకలాపాలతో పాటు పలు అంశాలపై చర్చించారు.

## సాయిచంద్‌కు ఘన నివాళి

**వేములవాడ, ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రజా ఉద్యమ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ సాయిచంద్ అకాల మృతి పట్ల బిఆర్ఎస్ ఫార్టీ సీనియర్ నాయకులు చల్మెడ లక్ష్మీనరసింహరావు శనివారం సంతాపం తెలిపారు. వేములవాడలోని ఆయన కార్యాలయంలో సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సాయి చంద్ మరణం తెలంగాణకు తీరని లోటు అన్నారు. మలిదశ తెలంగాణలో ఉద్యమంలో తన గళంతో ఊపిరి పోసి రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన పోషించిన సాయిచంద్ మరణం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తీగల రవీందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపల్లి పాఠశాలలో డిఈవో సందర్శన

**వేములవాడ, ప్రభాతవార్త :**



వేములవాడ మండలం మర్రిపల్లి పాఠశాలను జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల వివరాలు, కంప్యూటర్ చాంప్స్ శిక్షణ, పఠన కార్యక్రమాల అమలు చేస్తున్న తీరును తరగతి గదులలో విద్యార్థులను పలు విషయాలపై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలల ఎంపిక పోటీలు

**ప్రభాతవార్త, ఇల్లందకుంటః**

2023-24వ విద్యా సంవత్సరమునకు గాను నాలుగు, ఐదవ తరగతులకు క్రీడా పాఠశాలలో ప్రవేశం కోసం 4వ తేదీన (4వ తరగతి), 5వ తేదీన (5వ తరగతి) జెడ్‌పిహెచ్‌ఎస్ ఇల్లందకుంట ఉన్నత పాఠశాల మైదానంలో ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్, మండల ఎస్‌జిఎఫ్ సెక్రటరి సి.హెచ్ శ్రీనివాస్‌లు ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇట్టి క్రీడా పాఠశాలలో ప్రవేశానికి జరిగే ఎంపిక పోటీలకు ఈ క్రింది అర్హతలు ఉండాలన్నారు. 4వ తరగతి ప్రవేశం కొరకు 3వ తరగతి పూర్తయి 4వ తరగతి చదువుతూ ఉండాలని, 01-09-2014 నుంచి 31-08-2015 మధ్య జన్మించి ఉండాలని సూచించారు. అలాగే 5వ తరగతి ప్రవేశం కొరకు 4వ తరగతి పూర్తయి 5వ తరగతి చదువుతూ ఉండాలని, 01-09-2013 నుంచి 31-08-2014 మధ్య జన్మించి ఉండాలన్నారు. అదే విధంగా ఆధార్‌కార్డ్ జిరాక్స్, జనన ధృవీకరణ పత్రం, పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోలు నాలుగు తీసుకొని రావాలన్నారు. ఇందులో పాల్గొనే విద్యార్థులు ఈనెల 3న జెడ్‌పిహెచ్‌ఎస్ ఇల్లందకుంట పిఈటి పత్తి రాజు(9573851514) వద్ద తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఇట్టి ఎంపిక పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న ప్రాజెక్ట్ అధికారికి సన్మానం

**రామగిరి-ప్రభాతవార్త**

ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి 2 నందు ప్రాజెక్ట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎం.నరెందర్, ఇటీవలె బెల్లంపల్లి ఏరియాకు ఎస్ఓటు జీఎంగా బదిలీ అయ్యారు. జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆర్జీ3 జిఎం ఎన్.సుధాకర్ రావు, ఏపిఏ జిఎం కె.వెంకటేశ్వర్లు తో పాటు ఇతర అధికారులు శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛాన్ని ఇచ్చి, జ్ఞాపికను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ఎలీషా, ఎస్ఓటు జీఎంలు డి.బైద్య, జి.రఘుపతి, పిఓ ఓసి1 రాధాకృష్ణ, ఎన్.రమేష్, ఏజిఎం ఫైనాన్స్ శ్రీనివాసులు, డిజిఎం ఐఈడి కె.చంద్రశేఖర్, సివిల్ డిజిఎం పద్మరాజు లతో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సుద్దాల పరామర్శ

**రామడుగు ప్రభాతవార్త:**

మండల పరిధిలోని శ్రీరాములపల్లి అనుబంధ గ్రామమైన మాడిశెట్టిపల్లెకు చెందిన బిజెవైఎం మండల అధికార ప్రతినిధి మడిశెట్టి అనిల్ తల్లి కనుకమ్మ గత కొద్ది రోజులుగా గుండె సంబందిత సమస్యతో బాదపడుతూ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటుంది. ఈ మేరకు కార్యకర్తల ద్వారా విషయం తెల్సుకున్న మాజీ మంత్రి సుద్దాల దేవయ్య శనివారం అనిల్‌ను పరామర్శించి తల్లి కనుకమ్మ ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెల్సుకున్నారు. అనంతరం మాడిశెట్టి పల్లెలో కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రధాని నరేంద్రమోడి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి పార్టీ మండల అద్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి, దళిత మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిది జాడి బాలారెడ్డి, దళిత మోర్చా మండల అద్యక్షులు చంటి జితేందర్, మండల ప్రధాన కార్యదర్శి పొచంపల్లి నరేష్, బూత్ అద్యక్షులు మహేందర్, తిరుపతి, శ్రీనివాస్, జయంత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూర్‌లో సెల్ టవర్ ఎక్కిన యువకుడు

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మానకొండూర్ కేంద్రంలోని శనివారం లక్కీ వైన్స్‌లో మద్యం సేవిస్తూ, ఇద్దరి మద్యం బాబుల మధ్య గొడవ జరగడంతో మానకొండూర్ గ్రామానికి చెందిన నందగిరి కిరణ్(26)అనే యువకుడిని మరో ఇద్దరు యువకులు వైన్ షాపులో చితక బాదారని తనపై దాడీ చేశారని యువకుడు వైన్స్ పక్కనే ఉన్న సెల్ టవర్ ఎక్కి రెండు గంటలపాటు అందోళన చేశాడు. నన్ను కొట్టిన వ్యక్తులను వెంటనే పోలీసులు శిక్షించాలని యువకుడు కిరణ్ డిమాండ్ చేశాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సెల్ టవర్ ఎక్కిన యువకుడితో మాట్లాడి ఆ ఇద్దరిపై కేసు నమోదు చేస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో యువకుడు టవర్ దిగాడు. యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈవైన్ షాప్‌లో రోజుకో గొడవ జరగడం మామూలే అని మందు బాబులే అంటున్నారు.



# కోరుట్ల వార్త

# 4ప్రధాన రోడ్లు మంజూరీ, పనుల ప్రారంభం

**కోరుట్ల, ప్రభాతవార్త**



కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల్లోని 4ప్రధాన రోడ్లకు నిధులు మంజూరీ అయినట్లు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ రెండు పట్టణాలు వేగంగా విస్తరిస్తుండడంతో మరింత అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో రెండు పట్టణాల్లో నాలుగు ప్రధాన రోడ్లకు నిధులు మంజూరీ చేయాలని మంత్రి కేటీఆర్‌ను కోరామన్నారు. స్పందించిన మంత్రి మెట్‌పల్లి పోలీసు స్టేషన్ నుండి వెల్లుల్ల బైపాస్ రోడ్డుకు రూ. 1.5కోట్లు, కోరుట్లలోని ఝూన్సీరోడ్డు నుండి చాకలి ఐలమ్మ విగ్రహం వరకు, టీచర్స్ క్లబ్‌రోడ్ నుండి గడి బురుజు వరకు, వెంకటేశ్వరస్వామి ఆలయం నుండి గడి బురుజు వరకు రూ. 3కోట్ల 55లక్షలు మంజూరీ చేస్తు ఉత్తర్వులు జారీ చేశారు. అడిగిన వెంటనే 4రోడ్లకు రూ. 5కోట్ల 5లక్షలు మంజూరీ చేసిన మంత్రి కేటీఆర్‌కు ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ సంజయ్‌కుమార్‌లు ధన్యవాదలు తెలిపారు. ఇట్టి రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభం కాగా అట్టి రోడ్లను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేసి పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ, మండలాధ్యక్షుడు అన్నం అనీల్, దారిశెట్టి రాజేష్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, మున్సిపల్ కమీషనర్ ఎండి.అయాజ్, డీఈఈ అబినయ్, కౌన్సిలర్స్ ఎంబేరి నాగభూషణం, పెండెం గణేష్, నాయకులు పోగుల లక్ష్మీరాజంలతో పాటూ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పద్మశాలీలు సంఘటితంగా ఉండి రాజ్యాధికారాన్ని సాధించాలి

## : మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నాగరాజు

**కోరుట్ల, ప్రభాతవార్త**




పద్మశాలీలంతా సంఘటితంగా ఉండి ఏకతాటిపైకి రావాలని, అప్పుడే రాజ్యాధికారం సాధించవచ్చని మధ్య ప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, ఐఏఎస్ పరికిపండ్ల నరహరి, తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘ కన్వీనర్ రామ శ్రీనివాస్‌లు అన్నారు. పట్టణంలోని కటుకం సంగయ్య పంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ ఆత్మగౌరవ సన్నాహక సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలీలను ఏకం చేసేందుకు పద్మశాలీ ఆత్మగౌరవ సభను పెద్ద ఎత్తున నిర్వహించాలనే ఉద్దేశ్యంతో ఈ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. రాజకీయంగా పద్మశాలీలు ఎదిగినప్పుడే పద్మశాలీల అభివృద్ధి జరుగుతుందన్నారు. సంఘటితం, సమానత్వం, రాజ్యాధికారంతోనే కులాలు అభివృద్ధి చెందుతాయని, రాబోయే ఎన్నికల్లో మన పద్మశాలీలంతా ఐకమత్యంగా ఉండి సత్తాచాటాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు సాంబారు ప్రభాకర్, బోగ వెంకటేవ్వర్లు, సిరిసిల్లా, పెద్దపల్లి, నిజామాబాద్, రామగుండం, కరీంనగర్, హన్మకొండ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నాయకులు కాశీదాస్, బూర మల్లేశం, వేముల రాంమూర్తి, శ్రీనివాస్, గడ్డం మధు, జిల్లా దనుం జయ్, ఎంబేరి నాగభూషణం, గుడ్ల మనోహర్, ఆడెపు మధు, ముల్క ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ డే వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త**




జూలై 1 డాక్టర్ బిదన్ చంద్రరాయ్ జ్ఞాపకార్థం జరుపుకునే నేషనల్ డాక్టర్ డే, నేషనల్ పోస్టర్ వర్కర్‌డే వేడుకలను పట్టణంలోని లయన్స్ క్లబ్ కోరుట్ల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు వనపర్తి చంద్రమోహన్ మాట్లాడుతూ డాక్టర్ బిసి.రాయ్ గొప్పతనం, వారి సేవా భావం గురించి తెలుచుకొని వారికి నివాళు లర్పించామన్నారు. అనంతరం పట్టణంలోని వైద్యులు గంధ్ర దిలీప్‌రావు, వేముల ప్రభాకర్, మార్ల విజయ్‌కుమార్, రమేష్, ముక్క ఇంద్రనీల్, పసునూరి మనోజ్ కుమార్, ఒడ్నాల నరేష్, కటుకం జగదీశ్వర్, గంధ్ర అన్వేష్, ఆడెపు అనురాగ్, వేముల అరుణ ప్రభాకర్, వేముల సునీతారవికిరణ్, శృతి అన్వేష్‌లను, పోస్టల్ డే సందర్భంగా పోస్ట్‌మెన్ బోగ రాజేంద్రప్రసాద్, నారాయణ, శ్రీకాంత్, శ్రీనివాస్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ నాయకులు కుందారపు మహేందర్, కొండబత్తిని కృష్ణప్రసాద్, అల్లాడి శోభ, గుంటుక చంద్రప్రకాశ్, ఆడెపు మధు, అల్లాడి ప్రవీణ్, చాప కిశోర్, ఉషాకిరణ్, గుంటుక సురేష్, మంచాల జగన్, అజయ్‌రావు, గుంటుక మహేష్, శ్రీనివాస్, నారాయణగౌడ్, గంగాధర్, రవీందర్, ధనుంజయ్, వెంకట్రాములు, గుణాకర్‌రెడ్డి, జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సెప్టిక్ ట్యాంక్ యాజమానులతో సమావేశం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**




మున్సిపల్ కమీషనర్ ఆదేశాల మేరకు పట్టణంలోని సెప్టిక్ ట్యాంక్ వాహనాలు కలిగిన యాజమానులతో శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్ మాట్లాడుతూ వాహనాలు నిర్వాహకులు మున్సిపల్ కార్యాలయంలో లైసెన్స్ తీసుకోవాలన్నారు. సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసినపుడు దాని వ్యర్థాలను తప్పనిసరిగా ఏసుకొనిగుట్టలో గల ఎఫ్‌ఎస్‌టీపీలో మాత్రమే వేయాలన్నారు. ఎఫ్‌ఎస్‌టీపీలో కాకుండా బయట ఎక్కడైనా పారవేసనట్లయితే చర్యలు తీసుకోవడంతో పాటూ రూ. 5వేల నుండి 10వేల వరకు జరిమానా విధిస్తామన్నామన్నారు. ఈ సమావేశంలో అధికారులు ప్రవీణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

**చొప్పదండి ప్రభాతవార్త:**



పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఆర్ఎంపి, పిఎంపి అధ్యక్షులు బి. మల్లేశం ఆధ్వర్యంలో వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డా. రమాదేవి, రాజేష్‌లను ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి., పిఎమ్‌పి., అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి మేకల తిరుపతి, కోశాదికారి నలుమాచు శ్రీదర్, గౌరవ అద్యక్షులు బొడ ఎల్లారెడ్డి, ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు ఎస్.రామస్వామి, పి. కృష్ణ, ఎం. తిరుపతి, పి. రాజేష్, కె. రాజిరెడ్డి, ఎ. నాగరాజు, బి. సతీష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆసుపత్రి వైద్యుల ఆద్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించి కేక్‌ను కట్ చేసి స్వీట్లను పంపిని చేశారు. ఈ కార్యక్రమంలోమండల వైద్యాధికారి రమాదేవి, నేత్ర వైద్య నిపుణులు జక్కుల జగన్‌మోహన్, సి.హెచ్.ఒ. ప్రసాద్, సిబ్బంది లావణ్య, శోభారాణి, రాకేష్, పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా గ్రూప్-4 పరీక్షలు

**కోరుట్ల, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించిన గ్రూప్ -4 పరీక్షలు ప్రశాంతం వాతవరణంలో ముగిసినట్లు కోరుట్ల ఆర్డీఓ వినోద్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్-4పరీక్షల కోసం కోరుట్లలో 19సెంటర్‌లు, మెట్‌పల్లిలో 12సెంటర్‌లు లు ఏర్పాటు చేశామని, ఈ సెంటర్‌లలో కోరుట్లలో 5వేల 184మంది అభ్యర్థులు, మెట్‌పల్లిలో 3వేల 744మంది అభ్యర్థులు మొత్తంగా 8928మంది హాజరుకావాల్సి ఉండగా అందులో ఉదయం పరీక్షలో 1568 మంది, మధ్యాహ్నం పరీక్షలో 1586మంది గైర్హాజరయ్యారు. పరీక్షలు వ్రాసిన ఆన్సర్ సీట్స్ పోలీసు భద్రత మధ్య తరలించినట్లు సూచించారు.

# శ్రీఅష్టలక్ష్మీ ఆలయంలో జిల్లా అదనపు జడ్జీ నారాయణ పూజలు

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని ఆదర్శనగర్‌లోని శ్రీఅష్టలక్ష్మీ సహిత శ్రీలక్ష్మీనారాయణ ఆలయంలో జిల్లా అదనపు జడ్జీ ఎస్.నారాయణ, కోరుట్ల జడ్జీ నారం అరుణ్ కుమారులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు రామకృష్ణ శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ పక్షాన స్వామి వారి పట్టు వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు రామకృష్ణచార్య, తిరుకోవెల ప్రసాద్, ఆలయ నిర్వాహకులు రామస్వామిగౌడ్, కాలనీవాసులు ముత్యాల గంగాధర్, వెంకట్రాములు, అజంంయ్య, రమేష్, కిరణ్, వెంకటేశ్వర్‌రావు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కంపెనీలు తినుబండరాలను నిలిపివేయాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**




దేశాయిబీడీ కంపెనీ నిర్వాహకులు బీడీ కార్మికులకు బలవంతంగా తినుబండారాలను ఇచ్చే విధానాన్ని నిలిపివేయాలని ఏఐటీయూసీ బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి సుతారి రాములు డిమాండ్ చేశారు. బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులంతా శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరిశ్రమలో నిరక్షరాస్యులైన వేలాది మంది మహిళ బీడీ కార్మికులు బీడీలు చుడుతూ ఉపాధి పొందుతున్నారన్నారు. బీడీ కార్మికులకు బలవంతంగా తినుబండారాలను ఇస్తే కంపెనీల ముందు ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మికులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# జగిత్యాల విశేష అభివృద్ధి

**అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి**

**అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు**

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల నియోజకవర్గం నాలుగు ఏళ్లలో ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని 11వ వార్డు గాంధీనగర్‌లో శనివారం రూ.5 లక్షలతో మిత్త అయ్యాళ్వార్ సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మిత్త అయ్యాళ్వార్ కులానికి నాకు ఎంతో అవినాభవ సంబంధాలు ఉన్నాయని అన్నారు.జగిత్యాల పట్టణంలో గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధిని చేసి చూపామని తెలిపారు.నిజామాబాద్ రూట్ లో ప్రమాదాలు చాలా జరుగుతున్నాయని దృష్టిలో పెట్టుకొని 18 కోట్లతో ఫోర్ వే పనులు చేపడుతున్నామని తెలిపారు.కెసిఆర్ వల్ల దళిత బంధు, కళ్యాణ లక్ష్మి పథకాలు నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ స్థానిక కౌన్సిలర్ బాలే లతశంకర్,బిఆర్ఎస్‌పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద్‌రావు, రైతు సమన్వయ సమితి నాయకులు అల్లాల దామోదర్‌రావు, మిత్త అయ్యాళ్వార్ కుల సంఘం జిల్లా అధ్యక్షులు తిరునగరి శ్రీనివాస్, సభ్యులు పరంకుశం క్రాంతి,పెద్ది ఉదయ్,తిరికోవెల వేణు,తిరునగరి రాజు, రంగయ్య,నర్సయ్య,బిఆర్ఎస్ కౌన్సిలర్స్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో ఎన్‌హెచ్‌డి-1 కార్యక్రమాలు

**మంత్రి కొప్పుల ఆధ్వర్యంలో బాలామృతంపై అవగాహన**

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గోవిందుపల్లి గ్రామంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లల తల్లులకు బాలామృతం,ఎగ్స్ టిహెచ్ఆర్ పంపిణీ చేయడం జరిగింది.కాగా గోవింద్‌పల్లి,చిల్వాకోడూర్,దట్నూర్ అంగన్వాడీ కేంద్రాలలో ఎన్‌హెచ్‌డి వన్ కార్యక్రమాలు నిర్వహించి పిల్లల బరువులు,ఎత్తులు,జబ్బ చుట్ట కొలతలు గర్భిణీ స్త్రీల బరువులు ఎత్తులు,జబ్బ చుట్టుకొలత తీసి తల్లులకు గ్రోత్ కార్డ్స్ మీద అవగాహన కలిగించారు.పిల్లలపై తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహారం,ఆరోగ్యం బాలంతం ప్లేస్ యొక్క ఆవశ్యకత గూర్చి తల్లులకు వివరించి చెప్పారు.ఈ కార్యక్రమంలో మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో పాటు ఎంపిపి నక్క శంకరయ్య,జెడ్పిటిసి గోస్కుల జలేంధర్,వైస్ ఎంపిపి ఆవుల సత్యం,ఎఎంసి చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు,వైస్ చైర్మన్ లింగారెడ్డి,గ్రామ సర్పంచ్, ఎంపిటిసి,వార్డు సభ్యులు,ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత,అంగన్వాడీ టీచర్స్ సరోజన,మంజుల,గంగాభవాని,ఆశా వర్కర్ గర్భవతులు బాలింతలు, తల్లులు, వివో మెంబర్స్ పిల్లలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సామాన్యులు అష్ట కష్టాలు

**ధరల నియంత్రణపై పట్టింపులేని ప్రభుత్వం**

**కూరగాయలపై ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వాలి**

**మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి డిమాండ్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



సామాన్యుల కష్టాలు పట్టించుకోని ముఖ్యమంత్రి కెసిఆర్ సర్కార్‌ను రానున్న ఎన్నికల్లో గద్దె దించాలని,అందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి అన్నారు. ఆలిండియా మహిళా కాంగ్రెస్,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు పిలుపుమేరకు శనివారం జగిత్యాలలో కూరగాయల,నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా విజయలక్ష్మి ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ మహారాష్ట్రకు 600 కార్లలో ప్రచారానికి వెళ్లిరావడానికి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దొరికిన సమయం రాష్ట్రంలోని సామాన్యుల కష్టాలు తెలుసుకోవడానికి తీరికలేక పోవడం బాధకరమన్నారు.అకాల వర్షాలతో తీవ్ర నష్టం జరిగిన నష్ట పరిహారం ఇవ్వడంలో ప్రభుత్వం మాట తప్పిందని ఆరోపించారు. దిగుబడి తగ్గడంతో కూరగాయల ధరలు అమాంతం పెరిగి సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయాయని,ఇందుకు ప్రభుత్వం కూరగా యలపై సబ్సిడీ ఇచ్చి రైతులను, వినియోగ దారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో 9 రకాల నిత్యావసర వస్తువులను రేషన్ షాపుల ద్వారా అందించి పేద,బడుగు,బలహీన వర్గాల వారికి ఆదుకుందని విజయలక్ష్మి గుర్తుచేస్తూ, కెసిఆర్ ప్రభుత్వం పేదలను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. నిత్యా వసర, కూరగాయల ధరలను ప్రభుత్వం నియంత్రించాలని ఆమె డిమాండ చేశారు.అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు కెసిఆర్ హామీ ఇచ్చిన ప్రకారం పరిహారం ఇవ్వాలన్నారు. తెలంగాణ ప్రజల గురించి ఆలోచించే సమయం లేని ముఖ్య మంత్రి కెసిఆర్‌కు తగిన రీతిలో ప్రజలు బుద్ధి చెప్పాలని విజయలక్ష్మి కోరారు.ఈ కార్యక్రమంలో అల్లాల సరిత రమేష్‌రావు,చిట్ల లత,నాగిరెడ్డి రజిత,లత, రూప,సౌజన్య, నాయకులు మన్సూర్,కౌన్సిలర్లు దుర్గయ్య,నక్క జీవన్, ముంజాల రఘువీర్‌గౌడ్,గోలి శేఖర్, రజినీకాంత్, రియాజ్,సంతోష్,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు

వెల్గటూర్,ప్రభాతవార్త :

ఈనెల 4న వెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి బత్తుల భూమయ్య తెలిపారు.ఈ పోటీల నిర్వహణపై శనివారం వెల్గటూర్ మండల విద్యా వనరుల కేంద్రంలో ఆయన అధ్యక్షతన వెల్గటూర్,ఎండపల్లి మండలాల పీఈటిలు,పిడిలతో సమావేశాన్ని నిర్వహించారు. 2023-24 విద్యా సంవత్సరానికి 4,5 తరగతుల్లో ప్రవేశాలకు గాను బాల బాలికలకు ఈ ఎంపిక పోటీలు జరుగుతాయని ఆయన తెలిపారు.మూడవ తరగతి పూర్తి చేసి ప్రస్తుత విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువు తున్న విద్యార్థిని, విద్యార్థులు 01/09/2014 నుంచి 31/08/2015 మధ్య జన్మించి ఉండాలని,నాలుగో తరగతి పూర్తి చేసి 5వ తరగతి ప్రవేశం పొందగోరే విద్యా ర్థులు 01/09/2013 నుండి 31/08/ 2014 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. ఈ ఎంపిక పోటీలకు హాజరయ్యే విద్యార్థులు ప్రస్తుతం చెబు తున్న పాఠశాల నుంచి స్టడీ బోనోఫైడ్ సర్టిఫికేట్స్, జనన ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, ప్రోగ్రెస్ రిపోర్ట్,పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు (10),కుల ధృవీకరణ పత్రాలు తీసుకురావాలని పేర్కొన్నారు.ఈ పోటీల ఎంపి కలపై సందేహాల నివృత్తి కోసం వెల్గటూర్ జెడ్పిహెచ్ఎస్ ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజ మల్లయ్య (9441431287), ఆదర్శ పాఠశాల పిఈటి కొప్పుల గంగాధర్ (7306224589) లను సంప్ర దించాలని తెలిపారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు జులై 4న ఉదయం 9.30 నిమిషాలకు జెడ్పిహెచ్ఎస్ వెల్గ టూర్‌లో హాజరు కావాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిలో ఒక్కో తరగతి నుంచి 10 మంది బాలురు,10 మంది బాలికల చొప్పున జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగు తుందన్నారు.

## నవోదయాలో సీటు సాధించిన విద్యార్థికి సన్మానం

వెల్గటూర్,ప్రభాతవార్త :



ఎండపల్లి మండలంలోని అంబారిపేట ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న గుమ్మడి హారిణి జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలో మంచి ప్రతిభ కనబరిచి సీటు సాధించింది.కాగా శనివారం పాఠశాల మెమోంటోను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బత్తుల భూమయ్య,ప్రదానోపాధ్యాయురాలు ఆకుల చారుమతి, ఉపాధ్యాయులు సత్తయ్య,శ్రీదేవి,మల్లేషం,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే సందర్భంగా ఆర్ఎంపి,పిఎంపిలకు సన్మానం

ధర్మపురి,ప్రభాతవార్త :



డాక్టర్స్‌డే సందర్భంగా ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలో గల 11వ వార్డు కౌన్సిలర్ జక్కు పద్మ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ఎంపి,పిఎంపి లతో పాటు ఫిజియోథెరఫి వైద్య సేవలు అందిస్తున్న వారిని శనివారం ఘనంగా సన్మానించారు.స్వల్ప అనారోగ్యానికి గురైన వారికి ఎల్లవేళలా ఆర్ఎంపి,పిఎంపిలు ప్రాథమిక వైద్యం అందించే విషయంలో ముందుంటారని ఆమె పేర్కొన్నారు.ప్రభుత్వం వారికి సరైన గుర్తింపు నివ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యతలు జక్కు రవీంధర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంగనబట్ల దినేష్,జక్కు దేవేంధర్,ఆర్ఎంపిల మండల అధ్యక్షుడు మామిడాల రవీంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓసిపి 2 పివో నరేందర్‌ను సన్మానించిన రచ్చపల్లి గ్రామస్థులు

మంథని రూరల్ - ప్రభాతవార్త



సింగరేణి ఆర్జీ 3 ఏరియా పరిధిలోని ఓసిపి 2 పివో నరేందర్ బదిలీపై వెలుతున్న సందర్భంగా శనివారం మండలంలోని రచ్చపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ కనవేన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రచ్చపల్లి గ్రామ భూనిర్వాసితుల సమస్యల పరిష్కారంలో ఎంతో కృషిచేసిన నరేందర్ సేవలనను రచ్చపల్లి గ్రామ ప్రజలు మరిచిపోలేరన్నారు. అదేవిధంగా రచ్చపల్లి ఆర్అండ్ఆర్ కాలని అభివృద్ధి కోసం ఎంతో సహాకారం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అసిస్టెంట్ మేనేజర్ కోలా శ్రీనివాస్,, ఉపసర్పంచ్ గుర్రం సదానందం, వార్డు సభ్యులు శనిగరం నరేశ్, వంకుడోత్ సమ్మక్క, అషాడపు సురేశ్, కొల్లూరి భాగ్య, వడ్లకొండ సునిత, దేవరాజుతో పాటు పలువురు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైద్యాధికారిణికి ఘన సన్మానం

ఇబ్రహీంపట్నం / మల్లాపూర్ - ప్రభాతవార్త :

ఇబ్రహీం పట్నం మండలం లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో డాక్టర్స్‌డే సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలం వైద్యాధికారి డా.శ్రీజను, సిబ్బందిని శనివారం ఘనంగా సన్మానించారు. ఈ మేరకు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నోముల రంజిత్ మాట్లాడుతూ సమాజంలో డాక్టర్‌లు చేస్తున్న సేవలు చాలా గొప్పవని తెలిపారు. అలాగే డాక్టర్ శ్రీజ ఆధ్వర్యంలో ఇంకా రానున్న రోజుల్లో మరిన్ని సేవలు ప్రజలకు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరి రెబ్బాటి రాజశేఖర్, మాజీ అధ్యక్షుడు ఏలేటి చిన్నారెడ్డి, సభ్యులు ఏలేటి చిన్నారెడ్డి, సభ్యులు జెడి సుమన్, అలిశెట్టి మోహన్, మార బుచ్చన్న, పడాల రాజేంధర్, బొల్లవేని రాజేంధర్, రాజు, హాస్పిటల్ సిబ్బంది




ఉదయ్, విజయ్‌భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

డాక్టర్స్‌డేను పురస్క రించు కుని మల్లా పూర్ మండలం లోని కుస్తాపూర్ గ్రామంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ సీనియర్ డాక్టర్ సాదుల వెంకట స్వామిని శనివారం శాలువతో ఘనగా సన్మానించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వైద్యం అంటే ఒక వృత్తిగా కాకుండా ఒక శక్తిగా సేవలిందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ముత్యాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఆగడాలను అరికట్టాలి

### -కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం లక్‌పతి రెడ్డి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఆగడాలను అరికట్టాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం లక్‌పతి రెడ్డి తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరుతో మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నుండి కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కక్షపూరితంగా ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు శ్రీనివాస్‌రెడ్డి అర్థిక వనరులు దెబ్బతీయాలనే దురుద్దేశ్యంతో టిఆర్ఎస్ గుండాలతో భూమిని అక్రమించాలని, ఫౌల్ట్రీ ఫాంలను మూసివేయాలని గ్రామంలో ఫిర్యాదు చేయిస్తున్నారాని మండిపడ్డారు. ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ పార్టీ తరుపున ఖండిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఆగడాలను ప్రజలు గమనిస్తున్నారాని రాబోయే రోజుల్లో వారే తగిన గుణపాఠం చెబుతారాని తెలిపారు. ఈ కార్యక్రమంల మాజీ ఉపసర్పంచ్ బొమ్మెన రాజేంధర్, శ్రీధర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, కుంచెం గణేష్, కర్రె పోశెట్టి, గుగ్లావత్ రవినాయక్, కొగురి రాజేంధర్, మిల్కా నవీన్, నడికుడ మహిపాల్‌రెడ్డి, నాగరాజు, తిరుపతి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాలకు 4 ప్రధాన రోడ్లు మంజూరు

### -బిఆర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

ఎమ్మెల్యే చొరవతో కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాలకు 4 ప్రధాన రోడ్లు మంజూరు అయ్యాయని బిఆర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు డా.సంజయ్ మాట్లాడుతూ మెట్‌పల్లి, కోరుట్ల పట్టణాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ వేగంగా విస్తరించడంతో మరింత అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల్లో మరిన్ని రోడ్లు అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మంత్రి కెటిఆర్‌ని కోరగా స్పందించిన మంత్రి కెటిఆర్ మెట్‌పల్లి పోలీస్‌స్టేషన్ - వెల్లుల్ల బైపాస్ రోడ్డుకు రూ.1.5కోట్లు, కోరుట్ల పట్టణంలోని జాన్సీ రోడ్-చాకలి ఐలమ్మ విగ్రహం రోడ్, టీచర్స్‌క్లబ్ రోడ్-ఘడి బుర్జ్, వెంకటేశ్వర స్వామి ఆలయం-ఘడి బుర్జ్ వరకు రూ.3.5 కోట్ల నిధులు జారీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అడిగిన వెంటనే 4ప్రధాన రోడ్ల నిర్మాణాలకు కలిపి రూ.5కోట్ల 05లక్షల నిధులు మంజూరు చేసిన మంత్రి కెటిఆర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే జరిమానా

### -మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



ప్రభుత్వ నిషేదిత ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే కఠిన చర్యలతో జరిమానా విధించ బడునని మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. శనివారం మున్సి పల్ కమీషనర్ ఆదేశాల మేరకు ఇంచార్జి సానిటరి ఇన్స్‌పెక్టర్ రత్నాకర్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు పండ్ల దుకాణాలలో, బేకరిలలో, షాపులలో ఆకస్మిక దాడులు నిర్వహించి నిషేధిత ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకుని పలువురి యాజమానులకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆధికారులు ముజిబ్, షకీల్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



డాక్టర్స్ డేను పురస్కరించుకుని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డా.ఎ.ఆనంద్‌బాబు, గడ్డం రమేష్, డాక్టర్ నీలిసాగర్ పటేల్, డా.జాకబ్ కికరణ్, డా.శ్రీకాంత్‌లను క్లబ్ అధ్యక్షుడు దొంతుల ఆంజనేయులు శనివారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ వైద్యుల సేవలు వెలకట్టలేవని వైద్యంతో ప్రాణదాతగా నిలిచేది సమాజంలో ఒక్క డాక్టరే అని తెలిపారు. కరోనా సమయంలో వైద్యులు అందించిన సేవలు ఎంతో విలువైనవని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరి ముత్యాల ఆనంత్‌రెడ్డి, క్యాషియర్ బండారి రాజ్‌కుమార్, క్లబ్ జిఎలి కో ఆర్డినేటర్ వడ్డేపల్లి శ్రీనివాస్, గడ్డం శంకర్‌రెడ్డి, రాజేశ్వర్‌గౌడ్, పోలీస్ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, బొమ్మల శంకర్, నర్సింగారావు, గంగాధర్, క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 4 పరీక్షలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రూప్ 4 పరీక్షలు ముగిశాయి. శనివారం నిర్వహించిన గ్రూప్ ఫోర్ పరీక్షలను పటిష్ఠమైన పోలీసు భద్రతతో పరీక్ష కేంద్రల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరిగిందన్నారు . పరీక్ష కేంద్రలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ తనీఖిలు చేశారు. 14011 దరఖస్తు చేసుకోగా 50 కేంద్రలను ఏర్పాటు చేశారు. ఉదయం 11,846, మద్యాహ్నం 11,803 మంది అభ్యర్థులు హాజరై పరీక్షలు రాశారు.

## ఈవీఎం, వీవీప్యాట్, స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని నూతన సమీకృత కలెక్టర్ కార్యాలయ సమీపంలో గల ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి శనివారం రోజు అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి పరిశీలించారు.

## దేశం కోసం ప్రాణాత్యాగం చేసిన వారిపై కెటిఆర్ అపహాస్యం సరికాదు

### -కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డా.బెజ్జారపు శ్రీనివాస్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



దేశం కోసం ప్రాణాత్యాగం చేసిన వారిపై కెటిఆర్ అపహాస్యం సరికాదని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డా.బెజ్జారపు శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల మంత్రి కెటిఆర్ ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ దేశం కోసం ప్రాణ త్యాగం చేస్తే వారి ప్రాణత్యాగాన్ని ఇటలీ కోసమా లేక భారతదేశం కోసం చేశారా అని అపహాస్యం అడటం కెటిఆర్ అహంకారానికి నిదర్శనమన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఘనత కాంగ్రెస్‌కు దక్కుతుందని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో ఎందరో విద్యార్థులు, ఉద్యోగులు, యువకులు ప్రాణత్యాగం చేస్తే వారి త్యాగానికి ఫలితంగా ఆనాడు సోనియా గాంధీ తెలగాణ ఏర్పాటుకు అనుమతినిచ్చిందని తెలిపారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత ప్రాణత్యాగం చేసిన కుటుంబాలు బాగుపడలేదు కాని సిఎం కెసిఆర్ కుటుంబం ఆర్థికంగా బలపడిందని రాష్ట్రం ఏర్పాటు కోసం చేసిన ఉద్యమంలో కల్వకుంట్ల కుటుంబం నుండి ఏ ఒక్కరు ప్రాణ త్యాగం ఎందుకు చేయలేదని మంత్రి కెటిఆర్‌ను ప్రశ్నించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వారిపై అపహాస్యం చేయడం మంత్రి కెటిఆర్ మానుకోవాలని హెచ్చరించారు.

## అల్గునూర్‌లో ఘనంగా బోనాల పండుగ

### - బోనమెత్తిన కార్పోరేటర్ సల్ల శారద రవీందర్..

తిమ్మాపూర్ ప్రభాత వార్త:



కరీంనగర్ కార్పోరేషన్ పరిధి లోని ఎనిమిదవ డివిజన్ అల్గునూర్‌లో తమ కుల దైవమైన పెద్దమ్మకు ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగా సంబరంగా నిర్వహించారు. ఇంటికో బోనంతో ఆల యానికి బయలు దేరారు. సంఘం నాయకులు సిల్ల రాములు ఇంట్లో కార్పోరేటర్ సల్ల శారద ఎత్తుకొని వేడుకగా ప్రారంబించగా ముదిరాజ్ కులస్తులు డప్పుచప్పుల్లతో డీజే సౌండ్స్ నడుమ ఆలయానికి ర్యాలీగా వెళ్లారు. ఆదివారం ఆలయంలో పెద్దమ్మ పట్నం వేడుక కన్నుల పండగా జరుగ నుండగా, పలువురు ప్రముఖులు పాల్గోని, అమ్మవారిని దర్శించుకోనున్నట్లుగా అద్యక్షుడు సిల్ల రాములు తెలిపారు.

# నకిరేకల్ గడ్డపై సిపిఎం జెండా ఎగరేస్తాం

*చిట్యాల రూరల్, జులై 1, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థిని గెలిపించి, నకిరేకల్ గడ్డపై సీపీఎం జెండాను ఎగరేస్తామని ఆపార్టీ మండల కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి ధీమా వ్యక్తంచేశారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఆపార్టీ గ్రామశాఖ సమావేశం జోగు లక్ష్మయ్య అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కుల, మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజల మధ్య సమైక్యతకు గొడ్డలిపెట్టుగా మారిన బీజేపీని ఓడించేందుకు ప్రజాతంత్ర శక్తులు, అభ్యుదయ వాదులు ఏకం కావాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఎం పార్టీకి నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు అండగా ఉన్నారని పేర్కొన్నారు. గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మండలంలోని చిట్యాల, వట్టిమర్తి, గుండ్రాంపల్లి గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, నేరడ, చిన్నకాపర్తి, ఉరుమడ్ల, తాళ్లవెల్లంల, సుంకెనపల్లి గ్రామాలలో ఇళ్ల స్థలాలు ఇచ్చిన పేదలకు వెంటనే రూ. 5లక్షలతో గృహలక్ష్మి పథకాన్ని అమలు



చేయాలన్నారు. ఇళ్లు, ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 3న నిర్వహించ తలపెట్టిన కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ జహంగీర్, శాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య, నాయకులు రత్నం యాదయ్య, రెడపాక మల్లయ్య, బుస్సు లింగస్వామి, బుస్సు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి : నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*కట్టంగూర్, జూలై 11 ప్రభాతవార్త*

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. శనివారం మండలంలోని బొల్లేపల్లి గ్రామపంచాయతీలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిరి ్మంచనున్న సిసి రోడ్లతోపాటు ఆవాస ప్రాంతమైన పెరిందేవిగూడెంలో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్లు, మురుగుకాల్వలకు ఎమ్మెల్యే చిరుమర్తి ముఖ్యఅతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అధికారంలోకి ప్రతి పల్లెలో పనులు జరుగుతున్నాయని, అభివృద్ధి పథంలో పల్లెలు పరుగులు పెడుతున్నాయన్నారు. ప్రజలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గుర్తుంచుకొని మూడోసారి బిఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకు రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తి లింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పోగుల నర్సింహ,



మండలపార్టీ అధ్యక్ష,కార్యదర్శులు ఊట్కూరి ఏడుకొండలు, వడ్డె సైదిరెడ్డి, బొల్లేపల్లి ఎంపిటిసి వల్లపు నాగలక్ష్మిశ్రీనివాస్‌రెడ్డి, మల్లారం సర్పంచి దాసరి సంజయ్, బిఆర్ఎస్ మండల నాయకులు, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాలనర్సింహగౌడ్, నాయకులు ఊట్కూరి శంకర్ పాల్గొన్నారు.

## డా.ఎస్.ఎం.గిరిధర్‌కు ఘనసత్కారం

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



ఇంటర్నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్.ఎం గిరిధర్‌ను మిత్రబృందం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిస్వార్థపూరితంగా మూడు తరాలుగా ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని కొనియాడారు. సన్మానించిన వారిలో గుండ్లపల్లి శ్రీరామ్ గౌడ్, గంగపురం పుష్పగిరి, నల్లన్ థిఫుళ్ భాస్కర్, గౌలికార్ భాను ప్రకాష్, బుక్కాల నరేష్, బద్ధ అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత కో-ఆపరేటివ్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న నల్లగొండ డిసిసిబి చైర్మన్ మహేందర్‌రెడ్డి

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

ఢిల్లీలో శనివారం ప్రగతి మైదాన్ కాన్ఫరెన్స్ హాల్లో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి, కేంద్ర ప్రభుత్వ కోఆపరేటివ్ వాఖ మంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన అఖిలభారత కో-ఆపరేటివ్ కాన్ఫరెన్స్‌ల్లో నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



## దాతృత్వం చాటుకున్న నంగునూరు సోమయ్య

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేటకు చెందిన నంగుఏనూరు సోమయ్య దాతృత్వం, దయగుణం చాటుకుని ఆదర్శంగా నిలిచారు. నాయి బ్రాహ్మణ కుటుంబానికి చెందిన నందం కుమారుడు సాయిరాం ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ బంజారాహిల్స్ స్టార్ ఆసుపత్రిలో ఖరీదైన చికిత్స పొందుతుండగా మెడికల్ షాప్‌కు చెందిన నంగునూరు సోమయ్య తన వాట్సాప్, ఫోన్ గ్రూపులలో ఈ సమాచారాన్ని పోస్ట్ చేశారు. పేద కుటుంబానికి చెందిన సాయిరాంకు ఆర్థికంగా చేయూతనివ్వాలని కోరగా వేల రూపాయలు జమ చేసి బాధిత కుటుంబానికి అందజేశారు. పలువురు సోమయ్యను ప్రత్యేకంగా అభినందించారు. ఆదర్శమని కొనియాడారు.

## ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ భరత్‌కు సన్మానం

*రాజాపేట ప్రభాతవార్త:*



వైద్యుల దినోత్సవం సందర్భంగా శనివారం రాజాపేట ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ భరత్‌ను పలువురు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మేడిశెట్టి సురేందర్; దాచేపల్లి శ్రీనివాసులు, బాలరాజు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

### -డాక్టర్ మార్త మాధురిని సత్కరించిన వాసవి క్లబ్

*రాజాపేట ప్రభాతవార్త:*



డాక్టర్స్ డే సందర్భంగా శనివారం గ్రామీణ వైద్యులను, మాసాయిపేటలో సబ్ సెంటర్ వైద్యాధికారిగా చక్కటి విధులు నిర్వర్తిస్తున్న మార్త మాధురిని భువనగిరి వాసవి క్లబ్ ఘనంగా సత్కరించి జ్ఞాపికతో అభినందించారు. రాజాపేట పట్టణంలోని గ్రామీణ వైద్యులు డాక్టర్ చింతల రవీందర్, బోగ దివాకర్, ఠాగూర్ కిషన్ సింగ్, భోగ జ్ఞానేందర్, సకినాల లక్ష్మణ్, చిన్నం చంద్రశేఖర్, మెడికల్ షాప్‌లకు చెందిన నంగునూరు సోమయ్య, బెజగం శ్రీనివాసులు లను రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ చేనేత శాలువా, యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి లడ్డు ప్రసాదం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా వారందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

## లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్‌గా పుల్లూరి ఉపేందర్ నియామకం

*రాజాపేట ప్రభాతవార్త:*



లయన్ స్టిక్ ఇయర్ 2023-2024 కోసం 2023 జూలై 1 నుండి 2024 జూన్ 30 వరకు ఎల్‌సిహెచ్ గ్రేటర్ బంజారా సభ్యుడు లయన్ ఉపేందర్ పుల్లూరిని జిల్లా గవర్నర్ లయన్ వి.లక్ష్మి జోన్ చైర్ పర్సన్‌గా నియమించారు. శనివారం ఈ విషయాన్ని తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కాస్మోస్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ వెస్ట్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ బ్లూస్ లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ గ్రేటర్ బంజారా అతని జోన్ పరిధిలోకి వస్తాయి. సమాజానికి సేవలందించేందుకు నాలుగు క్లబ్‌లను సమన్వయం చేసుకోవాలి. లయన్ ఉపేందర్ పుల్లూరి మాట్లాడుతూ.. తనను జోనల్ చైర్ పర్సన్‌గా నియమించినందుకు జిల్లా గవర్నర్ లయన్ వి.లక్ష్మికి కృతజ్ఞతలు చెప్పారు. రాజాపేటలోని అన్ని పార్టీల నాయకులు, యువకులు స్వచ్ఛంద సంస్థల వారు ఆర్యవైశ్యులు, జర్నలిస్టులు పుల్లూరి ఉపేందర్‌ను అభినందించారు.

## ఘనంగా అంతటి నర్సింహాగౌడ్ జన్మదిన వేడుకలు

*చిట్యాల రూరల్, జులై 1, ప్రభాతవార్త*



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి నర్సింహా గౌడ్ తన జన్మదినం సందర్భంగా ఆగ్రామ శివారులోని జాతీయ రహదారి పక్కన గల శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో ఆయన సతీమణి అంతటి పారిజాతతో కలిసి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు వల్లూరి లక్ష్మీనరసింహమూర్తి శర్మ అర్చన చేసి స్వామివారి ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ఆయన అభిమానులు ఏర్పాటు చేసిన కేకును నర్సింహా కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని అమ్మానాన్న అనాథ ఆశ్రమంలో తన జన్మదినం సందర్భంగా ఆయన పండ్లు పంపిణీ చేశారు. ఆశ్రమ నిర్వహణకు రూ. 5వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అంశల శ్రవణ్ కుమార్, గోలి నరేష్, ఉమ్మెత్తల శివకుమార్, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లుల కార్మికుల వేతనాలు పెంచాలి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి ముత్యంరావు**

మంథని రూరల్ - ప్రభాతవార్త

రైస్‌మిల్లుల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ వారికి వేతనాలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు కోరారు. శనివారం మండలంలోని రైస్‌మిల్లులను సిఐటియు బృందం ఆధ్వర్యంలో పర్యటించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా 12గంటల పనివిధానాన్ని రైస్‌మిల్లుల్లో అమలు చేస్తున్నారని ఆదివారం పండుగ సెలవులు కూడ ఇవ్వటం లేదని కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం అమలు చేయటం లేదని వారికి పిఎఫ్ నామమాత్రంగా కడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కార్మికులకు కనీస వేతనాలు ప్రభుత్వం 2007 నుండి పెంచకుండా నిర్లక్ష్యం చేస్తుందని దీనితో కార్మికులు యజమాన్యాలతో వేతనం పెంపు



గురించి మాట్లాడలేక పోతు న్నారు. రైస్‌మిల్లుల కార్మికుల కనీసవేతనాల జీవోలను సవరించి క నీసవేతనంగా రూ. 26,000నిర్ణయించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా మంథని మండలంలోని రైస్‌మిల్లుల్లో చట్టబద్ధమైన సౌకర్యములు అమలు చేయలేకపోవటాన్ని ఆయన వ్యతిరేకించారు. దీనిపైన సంబంధిత కార్మికశాఖకు ఫిర్యాదు చేస్తామన్నారు. వీటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఆందోళన కార్యక్రమాలు చేపట్టుతామని అన్నారు. రైస్‌మిల్లుల్లోని అన్నివిభాగాల కార్మికులు ఆందోళనలో కలసికట్టుగా రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైస్‌మిల్లు ఆపరేటర్స్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి తాండ్ర అంజయ్య, సిఐటియు డివిజన్ నాయకుడు బూడిద గణేష్ తదితరులు

# ఓటరు జాబితా శుద్ధీకరణ సమావేశం

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలో 18 సంవత్సరాలు నిండిన నూతన ఓటర్లుగా నామోదు కోసం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో తాహసీలార్ కార్యాలయంలో శనివారం అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ జూన్ 23వ తేదీ వరకు బిఎల్‌వోలు ప్రతి ఇంటికి వెళ్లి సర్వేనిర్వహించాలని భారత ఎన్నికల సంఘం ఆదేశించినను దానిని అమలు చేయలేదని అదేవిధంగా సింగరేణి బొగ్గు గనుల ప్రభావిత పునరావాస గ్రామాలైన పెద్దంపేట, మంగలిపల్లి, జల్లారం, లద్నాపూర్, రచ్చపల్లి ఓటర్ల జాబితా పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుపైన అధికారులు స్పష్టత ఇవ్వాలని వారు కోరారు. కాగా 024అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమావేశాలకు ఆర్డీవో, నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి నిర్వహించాల్సి ఉండగా ఈ



సమావేశాన్ని మొక్కుబడిగా ఎన్నికల డిటి నిర్వహించటం పట్ల వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన శశిభూషణ్‌కాచే, ఆజీంఖాన్, బిఆర్ఎస్ పక్షాన ఏగోళపు శంకర్‌గౌడ్, తెలుగుదేశం పార్టీ పక్షాన మెండె రాజయ్య పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలు కాపాడే డాక్టర్లు నిజమైన దేవుళ్లు

**- కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ సురేందర్‌రెడ్డి**



మంథని - ప్రభాతవార్త

ప్రజల ప్రాణాలను కాపాడే డాక్టర్లు నిజమైన దేవుళ్లని వారు సకాలంలో వైద్యం అందించని పక్షంలో ఎంతో మంది ప్రాణాలు పోయేవని అలాంటి డాక్టర్లను గౌరవించుకోవటం మన కనీస ధర్మమని కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి మంథని మున్సిపల్ పరిధిలో వైద్యులను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్లు లేని ప్రపంచాన్ని ఊహించుకోలేమన్నారు. నేడు మారుమూల గ్రామాల్లో సైతం వైద్యులు అ ందుబాటులో ఉంటూ ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా మంథని ప్రాంతంలోని ప్రభుత్వ వైద్యశాలలోని వైద్యులు ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఆర్‌బిఎస్‌కె మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె. కుమార్, ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ రామకృష్ణారావులను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దొరగోర్ల శ్రీనివాస్, ఎరుకల ప్రవీణ్, భండారి ప్రసాద్, పెంటరి రాజు, పర్వవేన మోహన్‌యాదవ్, ఎరుకల రమేశ్‌బాబు, నాగుల రాజయ్య, మంథని శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా సోషల్‌మీడియా ఇంఛార్జి ఆరెల్లి కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి

మంథని - ప్రభాతవార్త

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఈనెల 4న మంథనిలో నిర్వహించనున్నామని దీనిని నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధు కోరారు. శనివారం రాజగృహాలో విగ్రహావిష్కరణ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు తరాల కోసం ఆనాడు త్యాగాలు చేసిన మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే ఈనెల 4న మంథనిలోని బొక్కలవాగు వంతెనపైన అవిష్కరించనున్నామని ఈ కార్యక్రమానికి ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ, పెద్దపల్లి ఎంపి బొర్లకుంట వెంకటేశ్‌నేత, భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణి పాల్గొంటారని ఈ కార్యక్రమాన్ని ప్రతిఒక్కరు బిఆర్ఎస్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విగ్రహకమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## మంథని ఎస్సైగా మధుసూదన్‌రావు

మంథని - ప్రభాతవార్త



మంథని పోలీసుస్టేషన్ నూతన ఎస్సైగా ఆది మధుసూదన్‌రావు నియమితులైనారు. ఈమేరకు రామగుండం సీపీ రెమా రాజేశ్వరి ఉత్తర్వులు జారీ చేశారు. మంథని ఎస్సైగా విదులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్‌ను పెద్దపల్లి టాస్కుఫోర్సు ఎస్సైగా బదిలీపై వెళ్లారు. మంథనికి నూతనంగా వచ్చిన ఎస్సై మధుసూదన్‌రావు ప్రస్తుతం మంచిర్యాల టాస్క్‌ఫోర్సు ఎస్సైగా పనిచేస్తున్నారు.

## జూలై 4న మండల పరిషత్తు సర్వసభ్యసమావేశం

మంథని - ప్రభాతవార్త

జూలై 4న మంథని మండల సర్వసభ్యసమావేశాన్ని ఎంపిపి కొండ శంకర్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు మండల పరిషత్తు అభివృద్ధి అధికారి రమేష్ తెలిపారు. మధ్యాహ్నం 2గంటలకు నిర్వహించే ఈ సర్వసభ్య సమావేశానికి సభ్యులు,అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

## మాజీ సర్పంచ్‌ను పరామార్శించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం విలోచవరం మాజీ సర్పంచ్ కొటం నారాయణ అనారోగ్యంతో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శనివారం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆసుపత్రికి వెళ్లి నారాయణను పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి నారాయణకు మెరుగైన చికిత్సను అందించే విధంగా చూడాలని ఆయన కోరారు.

## గాంధీ హాస్పిటల్ లో ఎమ్మెల్యే దుద్దిళ్ళ పరామర్శ



రామగిరి-ప్రభాతవార్త

హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న చిన్నారి కారుపాకల సిద్దార్థ్ ని పరామర్శించిన ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు.రామగిరి మండలం కల్వచర్ల వద్ద శుక్రవారం రోజు రాత్రి బైక్ పై వెళ్తున్న కారుపాకల సతీష్ (35) అతని కొడుకు కారుపాకల సిద్దార్థ్ ని లారీ ఢీ కొట్టడంతో కారుపాకల సతీష్ అక్కడికక్కడే మృతి చెందగా అతని కొడుకు కారుపాకల సిద్దార్థ్ (06) రెండు కాళ్ళు నుజ్జు నుజ్జు అయ్యాయి.వెంటనే స్థానికులు సిద్దార్థ్ ని హుటాహుటిన హైదరాబాద్ లోని గాంధీ హాస్పిటల్ కి తరలించారు.విషయం తెలుసుకున్న మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శనివారం గాంధీ హాస్పిటల్ కి వెళ్ళి చికిత్స పొందుతున్న చిన్నారి కారుపాకల సిద్దార్థ్ ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.వైద్య సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# పేద ప్రజల అభ్యున్నతే ప్రధాని నరేంద్రమోడి లక్ష్యం

- ప్రతి ఇంటికి మోడి పథకాలు తీసుకెళ్లాలి
- మోడి సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం
- మాజీ మంత్రి సుద్దాల దేవయ్య




చొప్పదండి ప్రభాతవార్త:

పేద ప్రజలను అన్ని రంగాలలో అభివృద్ధి పర్చడమే ప్రధానమంత్రి నరేంద్రమోడి లక్ష్యమని మాజీ మంత్రి బిజేపి రాష్ట్ర నాయకులు సుద్దాల దేవయ్య అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలో ఇంటింటికి బిజేపి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో మరోసారి మోడి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజేపి పార్టీ చాలా బలపడిందని రాష్ట్రంలో బిజేపి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా నరేంద్రమోడి ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలలో చేసిన అభివృద్ధి పనుల ను వివరిస్తూ చొప్పదండి నియోజక వర్గంలోని చొప్పదండి పట్టణ అద్యక్షులు ప్రశాంత్ ఆద్వర్యంలో జరిగిన ఇంటింటికి కరపత్రాలు పంపిణి చేసి కార్యక్రమానికి ముఖ్య అథితులుగా హజరైన మాజీమంత్రి సుద్దాలదేవయ్య ఇంటింటి ప్రచారంలో పాల్గొని నరేంద్రమోడి చేసిన తొమ్మిదేళ్ల పరిపాలనలో అభివృద్ధి కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలపై గడప గడపకు తిరుగుతూ ప్రజలందరికి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారుమాట్లాడుతూ నరేంద్రమోడి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వారు అందిస్తున్న పథకాల గురించి ప్రతి ఒక్క సామాన్యునికి తెలియజేసే విధంగా కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో చొప్పదండి నియోజక వర్గంలో ఖచ్చితంగా కమలం పువ్వు జెండా ఎగురబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి చిల్ల శ్రావణ్, పట్టణ ఉపాధ్యాక్షులు గుండేటి శివ, రొడ్డవేణి రాజు, తాడూరి రామకృష్ణ, బిజెవైఎం జిల్లా కార్యవర్గసభ్యులు గుర్రం సమర్ రెడ్డి, వివిధ మోర్చల అద్యక్షులు తాడూరి శివకృష్ణ, రాజన్నల తిరుపతి, బొడిగే సురేష్, నాయకులు గంగు సంపత్, ఏముండ్ల రాకేష్, అనూష్, కళ్యాణ్, సాగర్, ఆకాష్, అనుసాయి, హరిష్, తదితరులు పాల్గోన్నారు.

# రైతులకు అందుబాటులో సహకార సంఘం సేవలు

- సందర్శకులకు వివరించిన చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి





చొప్పదండి ప్రభాతవార్త:

దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సేవలు రైతులకు అందుబాటులో ఉంటాయని అందుకే దేశంలో అగ్రస్థానంగా నిలిచిందని సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి అన్నారు. ఈమేరకు నల్గొండ జిల్లా పి.ఎ. పల్లి సహకార సంఘం అద్యక్షులు ఎలుగురి వల్లపురెడ్డి, సిఇఒ వెంకటేశ్వర్‌రెడ్డి, పాలక వర్గ సభ్యులు చొప్పదండి సహకార సంఘాన్ని సందర్శించగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాటా ్లడారు. సంఘ అవరణలోని గోదాంలను వారికి చూపించి సంఘ పరిధిలోని గ్రామాలలో గోదాములను నిర్మించి రైతులకు అందుబాటులో విత్తనాలను ఫెస్టిసైడ్‌లను అందిస్తున్నామని తెలిపారు. రైతుకు దీనితో రవాణ ఖర్చులు తగ్గుతాయని వివరించారు. సోసైటి అంటే కేవలం పంట రునాలే కాకుండా రైతులకు అవసరమైన అన్ని రకాల రుణాలను అందిస్తున్నామని తెలిపారు. సంఘంలోని సభ్యులు అకాల మరణం చెందితే దహన సంస్కారాలకు పదివేల రూపాయలు అందిస్తున్నామని నాలుగు లక్షల ప్రమాదబీమా, ఉద్యోగులకు హెల్త్‌కార్డు సౌకర్యాలు కల్పించామని అన్నారు. దీర్ఘకాలిక రుణాలు వసూలులో వందశాతం వసూలు చేసి అగ్రస్థానంలో నిలిచిమని సిబ్బంది అందరం సమన్వయంతో పనిచేస్తున్నామని రైతుల సహాకారం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు గుర్రం ఆనంద రెడ్డి, లంబు రాజిరెడ్డి, నాంపెల్లి మల్లయ్య, సంఘ కార్యదర్శి కల్లెం తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## ప్రతి ఇంటికి మోడీ పథకాలను తీసుకెళ్ళాలి

-- తమిళనాడు బిజెపి నాయకులు రాధా కిషన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



మేరా బూత్ సబ్ సే మజ్బూత్ కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట పట్టణానికి అల్పకాలిక విస్తారక్ గా వచ్చిన తమిళనాడుకు చెందిన రాధాకిషన్ ఆబాది జమ్మికుంట, కొత్తపల్లి పరిధీలోని 6 బూత్‌లలో పర్యటించి కార్యకర్తలతో మాట్లాడారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల కాలంలో అనేక రకాల ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. కానీ వాటిని తెలంగాణలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పథకాలను తమ పథకాలుగా చెప్పుకునే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. కావున బిజెపి కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్ళి నరేంద్ర మోడీ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. బూత్ సభ్యులందరూ కలిసికట్టుగా బాగా పనిచేస్తున్నారని కార్యకర్తలను అభినందించారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల వరకు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేస్తే తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తుందని ఆ దిశగా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జీడి మల్లేష్, పల్లపు రవి, మోతే స్వామి, ఇటికాల స్వరూప, మోడం రాజు, కైలాసకోటి గణేష్, బూరుగుపల్లి రామ్, రామస్వామి, ఇల్లందుల శ్రీనివాస్, బూత్ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ - 4 పరీక్షలు

-- పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఏసిపి వెంకట్ రెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త:

శనివారం రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన గ్రూప్ - 4 పరీక్షలు జమ్మికుంటలో 10 సెంటర్లలో నిర్వహించగా అభ్యర్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాశారు. జమ్మికుంటలో ఏర్పాటు చేసిన 10 పరీక్ష కేంద్రాలలో 3355 మందికి ఇక్కడ సెంటర్ పడగా కేవలం 2419 మంది అభ్యర్థులు పరీక్షకు హజరయ్యారు. 936 మంది పరీక్షకు గైరాజరయ్యారు. 10 సెంటర్లలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను హుజురాబాద్ ఏసిపి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణ సిఐ బర్పాటి రమేష్ పర్యవేక్షణలో ఇల్లందకుంట ఎస్ఐ తోట తిరుపతి, వీణవంక ఎస్ఐ శేఖర్ రెడ్డి జమ్మికుంట ఎస్ఐ మహమ్మద్ యూనిస్ ఖాన్ బందోబస్తు నిర్వహిస్తూ పరీక్షలను ప్రశాంతంగా రాయడానికి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్షలు రాశారు. బందోబస్తుకు జమ్మికుంట ఎక్సైజ్ పోలీసులు కూడా తమ సేవలను అందించారు.



కరీంనగర్ వార్త

## క్రీడా పాఠశాలల ఎంపిక పోటీలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



2023 - 24 విద్యా సంవత్సరానికి గాను 4, 5వ తరగతిలకు క్రీడా పాఠశాలలో ప్రవేశం కోసం 4 నుండి 5వ తేది వరకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల జమ్మికుంట మైదానంలో ఎంపిక పోటీలు నిర్వహించడం విడపు శ్రీనివాస్ మండల ఎస్‌జిఎఫ్ సెక్రటరీ కె. రేణుక ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడా పాఠశాలలో ప్రవేశానికి ఎంపిక పోటీలకు ఈ క్రింది తెలిపిన అర్హతలు ఉండాలని పేర్కొన్నారు. 4వ తరగతి కొరకు మూడవ తరగతి పూర్తయి నాలుగో తరగతి చదువుతూ ఉండాలి. 1.9.2014 నుంచి 31.08. 2015 మధ్య జన్మించి ఉండాలి. 5వ తరగతి ప్రవేశం కొరకు నాలుగవ తరగతి పూర్తయి 5వ తరగతి ప్రవేశం కొరకు చదువుతూ ఉండాలి. 1.09.2013 నుండి 31.08.2104 మధ్య జన్మించి ఉండాలి. అదే విధంగా ఈ క్రింది ధ్రువపత్రాలు తప్పనిసరిగా తీసుకుని రావాలి. 1. ఆధార్ కార్డ్ జిరాక్స్, 2. జనన ధ్రువీకరణ పత్రం 3. పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు(4), జనన ధ్రువీకరణ పత్రం గ్రామపంచాయతీ లేదా మున్సిపాలిటీ నుండి తీసుకుని రావాలి. 3.07.2023 న ఇందులో పాల్గొనే విద్యార్థులు తమ యొక్క పేర్లను జడ్‌పిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల నందు నమోదు చేసుకోగలరని, 4.07.2023 న 4వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు, 5.07.2023 న 5వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఎంపిక పోటీలు నిర్వహించబడునని ఇట్టి ఎంపిక పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుంది. మిగతా వివరాల కోసం మండల ఎస్‌జిఎఫ్ సెక్రటరీ రేణుక ( 9705113132 ) ని సంప్రదించాలని మండల విద్యాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో ఘనంగా నేషనల్ డాక్టర్స్ డే

చొప్పదండి ప్రభాతవార్త:




లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆద్వర్యంలో శనివారం నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా చొప్పదండిలోని విక్రమ్ డాక్టర్, సాయకృష్ణ డాక్టర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అద్యక్షులు మాట్లాడుతూ డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ జయంతిని పురస్కరించుకుని జాతీయ వైద్యుల దినోత్సవం నిర్వహించడం జరుగుతందని తెలిపారు. చొప్పదండి లయన్స్ క్లబ్ ప్రతి సంవత్సరం డాక్టర్స్‌ని సన్మానించడం జరుగుతుందని అన్నారు. అనంతరం పోస్టల్ వర్కర్స్ డే సందర్భంగా చొప్పదండిలోని ముగ్గురు పోస్టల్ వర్కర్స్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అద్యక్షులు మహేశుని మల్లేశం, కార్యదర్శి దూస రాము, డిస్ట్రిక్ట్ అడిషనల్ సెక్రటరి మోరభద్రేశం, జిల్లా మైక్రో క్యాబినెట్ సభ్యులు కొల్లూరి ఆనందం, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్ పెద్ది లక్ష్మీకాంతం, కొల్లూరి జితేందర్, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ చింతల రవి, తొడుపునూరి లక్ష్మయ్య, బత్తుల భూమయ్య, నలుమాచు సుధాకర్, తదితరులు పాల్గోన్నారు.

# ఫీజుల బకాయిలు విడుదల చేయాలని వినతి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ తదితర కాలేజీ కోర్సులు చదివే 14లక్షల మంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల గత రెండు సంవత్సరాల ఫీజుల బకాయిలు 5వేల కోట్లు విడుదల చేయాలని, పెరిగిన ధరల ప్రకారం స్కాలర్‌షిప్ రెండురెట్లు పెంచాలని జనగామ బీసీ సంక్షేమసంఘం యూత్ అధ్యక్షులు పండుగ హరీష్ ముదిరాజన పిలుపునిచ్చారు. ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు బడ్జెట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. గత రెండు సంవత్సరాల ఫీజుల బకాయిలను చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని ఒత్తిడికి గురిచేస్తున్నారని, క్లాసుల నుంచి బయటకు పంపి ఎండలో నిలబెట్టి అవమాన పరుస్తున్నారని, అంతేగాక కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. దీని మూలంగా డిగ్రీ, పీజీ పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. ఫీజులు రాకపోవడంతో చదువుకోవడం ఇబ్బందిగా



తయారైందని, విద్యార్థులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారన్నారు. చదువు ద్వారా పేద కులాల్లో చైతన్యం పెరిగి రాజ్యాధికారం దశగా ఉద్యమాలు వస్తాయని భయపడుతున్నారన్నారు. విద్యార్థుల మొత్తం ఫీజుల స్కీమ్‌ను పునరుద్ధరించాలని కోరారు. పదివేల ర్యాంకు వరకు పూర్తి ఫీజులు మంజూరు చేస్తూ మిగతా బ్యాలెన్స్ కట్టలేక చాలామంది చదువులు మానేస్తున్నారని అని, మొత్తం ఫీజు మంజూరు చేయాలని కోరారు. అలాగే పెరిగిన ధరల ప్రకారం కాలేజీ విద్యార్థుల మెస్‌చార్జీలు, ఇంటర్ డిగ్రీ వారికి సంవత్సరానికి రూ.5500 నుంచి 20వేలకు, ఇంజనీరింగ్ పీజీ కోర్సుల వారికి రూ.6500నుంచి 20వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో జనగామ జిల్లా బీసీ నాయకులు పండగ అశోకన, చింతకింది హరీష్, దాసరి అశోక్, కడకంచి కరుణాకర్, విద్యార్థులు, వంగాల శ్రీకాంత్, చెవ్వరమేష్, కార్తిక్, రాకేష్ పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన సీఎం కేసీఆర్



**పాలకుర్తి, జూలై 1 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో గత తొమ్మిది సంవత్సరాలుగా సీఎం కేసీఆర్ ఇచ్చినటువంటి హామీలను విస్మరించి ప్రజలను మోసం చేస్తున్నాడని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం కోఆర్డినేటర్ బంద్రు శోభరాణి విమర్శించారు. శనివారం మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఖమ్మంలో జరిగే తెలంగాణ జనగర్జన సభ సమన్వయ సమావేశానికి హనుమాండ్ల ఝాన్సీరాణి శోభారాణి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం వస్తే బతుకుతులు బాగుపడతాయని అనుకున్న ప్రజలకు ఎలాంటి ప్రయోజనం జరగలేదని ఆమె అన్నారు. తెలంగాణ వచ్చాక కేవలం కేసీఆర్ కుటుంబం బాగుపడిందని ఆమె విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అధికారంలోకి వచ్చిన వెంటనే ధరని పోర్టల్ రద్దు, యువతకు నిరుద్యోగులకు, అమరవీరుల కుటుంబాలను ఆదుకుంటామని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్ కుటుంబానికి అన్ని పదవులు వచ్చాయని ప్రజలకు కష్టాలు, కన్నీళ్లు తప్ప ఏం లేవని ఆమె అన్నారు. తెలంగాణలో దుర్మార్గమైన పరిపాలన దొరల గడీలపాలన సాగుతుందని విమర్శించారు. ఎన్నారై ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా సమన్వయంతో పనిచేసి పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసేందుకు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశంలో డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, రాపాక సత్యనారాయణ, హమ్యానాయక్, గిరగాని కుమారస్వామి, ప్రభాకర్, కృష్ణమూరినత, సురేష్, వెంకన్న, భాస్కర్ మణెమ్మ, జలగం కుమార్, బక్కపుల్లయ్య, హేమలత నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## భాజపాను సంస్థాగతంగా బలోపేతం చేయాలి



**పాలకుర్తి, జూలై 1 ప్రభాతవార్త :**

భారతీయ జనతాపార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి ప్రతీ కార్యకర్త సైనికుడిలాగా పనిచేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ అన్నారు. శనివారం మండలంలోని వావిలాల గ్రామంలో జరిగిన బూత్‌స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకరావడానికి కేంద్ర పార్టీ వివిధ రాష్ట్రాల నుంచి పూర్తి స్థాయి కార్యర్తలుగా అనేకమంది వచ్చి దానిలో భాగంగా పాలకుర్తికి కూడా కన్యాకుమారి జిల్లానుంచి వచ్చిన కన్నల్ విష్ణు బాలచంద్రుడు వచ్చారని రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి తీసుకరావడానికి ప్రతీ కార్యకర్త సైనికుడి వలే పనిచేసి ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్, పట్టణ అధ్యక్షులు దుంపల సంపత్, నాయకులు విజయ్, మహేందర్, శ్రీకాంత్, సతీష్‌కుమార్, సుమిత్ పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్‌డే



**రఘునాథపల్లి, జూలై 1 ప్రభాతవార్త :**

లయన్స్‌క్లబ్ ఆప్ రఘునాథపల్లి స్టేషన్ నూతన అధ్యక్షులు పండి శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ డాక్టర్ డే సందర్భంగా శనివారం స్థానిక పీహెచ్‌సీలో డాక్టర్లను సన్మానించారు. పీహెచ్‌లో రోగులకు పంపిణీ చేశారు. అనంతరం విజయదుర్గా మాత ఆలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా క్లబ్‌లో నూతన సభ్యులు మణిరాజ్, కర్ణాకర్‌లు చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ లీడర్స్ పూర్వ అధ్యక్షులు కూరెళ్ల ఉపేందర్ గుప్తా, సీనియర్ లయన్ శంకరయ్య, కందుల అనిల్‌కుమార్, లక్ష్మణ్, క్లబ్ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, కోశాధికారి కె.ప్రదీప్, కె.రాజు, నవీన్‌కుమార్, బచ్చు శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వార కళ్యాణం



**చిల్పూర్, జూలై 1 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలంలోని వెంకన్న సన్నిధిలో శనివారం వారకళ్యాణంను వేదమంత్రోచ్చరణలతో అంగరంగ వైభవంగా కన్నుల పండువగా అర్చకులు నిర్వహించారు. ఈ కళ్యాణాన్ని భక్తులు కన్నుల పండువగా తిలకించారు. వివిధ గ్రామాల నుంచి పట్టణాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ స్వామివారి కళ్యాణం అనంతరం హన్మకొండ వాస్తవ్యులు గంట ఇవ్వన్‌రెడ్డి భరత్‌రెడ్డి, ఆలేఖ్యరెడ్డి అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లౌకిక, వామపక్ష శక్తులు ఏకం కావాలి




**పాలకుర్తి, జూలై 1 ప్రభాతవార్త :**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మళ్లీ గెలిస్తే భారతరాజ్యాంగాన్ని రద్దుచేస్తుందని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు నైనాలశెట్టి మూర్తి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని గీతకార్మిక భవనంలో నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశంలో రొయ్యల రాజు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండాను అమలు చేస్తుందని, మోడీ, షా నాయకత్వంలో ఫాసిస్టు ప్రభుత్వం క్రూరమైన చట్టాలను అమలు చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగాన్ని రద్దుచేసి మనుస్మృతుని అమలు చేయాలన్న సంకల్పంతో మోడీ ప్రభుత్వం ముందుకు వెళ్లుతుందని తెలిపారు. కేంద్రంలోని బీజేపీని ఓడించడానికి రాష్ట్రంలో బీజేపీ దాని మిత్రులను ఓడించడానికి తమ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రాజా, కుమార్, శ్రీనివాస్, సుదర్శన్, వీరు, మారెపల్లి, మల్లేశ్, అనంతోజు రజిత పార్టీనాయకులు పాల్గొన్నారు.

## సోమన్న ఆలయంలో జడ్జి పూజలు



**పాలకుర్తి, జూలై 1 ప్రభాతవార్త :**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వయంభువు శ్రీ చండికా సమేత సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జనగామ జిల్లా కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి సుచరిత శనివారం కుటుంబ సభ్యులతో కలిసి సోమేశ్వరుడికి పంచామృతాలతో అభిషేకాలు, లక్ష్మీనరసింహస్వామికి అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందచేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు 120 గజాల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలి

## జులై 3న కలెక్టరేట్ ధర్నా



తిప్పర్తి, జులై1, ప్రభాతవార్త:

ఇండ్లు లేని పేదలందరికీ ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల చొప్పున పంపిణీ చేయాలని, జులై 3న జరుగు కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నన్నూరి వెంకటరమణారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మన్నెం బిక్షంలు పిలుపునిచ్చారు. శనివారం తిప్పర్తి సెంటర్‌లో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో జులై3న జరుగు కలెక్టరేట్ ధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పోరాట వేదిక నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గృహలక్ష్మి పథకం కింద మూడు లక్షలు రూపాయలు ఇస్తామని ప్రకటించిందని అవి పెరుగుతున్న సిమెంట్, స్టీలు, ఇటుకలు, వర్కర్ చార్జీల ధరలకు ఏమాత్రం సరిపోవని ఐదు లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన పథకం కింద పేదల ఇంటి నిర్మాణానకి రూ. 10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి ప్రతి కుటుంబానికి 120 గజాల చొప్పున పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పేదల ఇంటి సమస్య నిర్మాణానికి ప్రభుత్వ ఆర్థిక సహాయం కోసం జరుగుతున్న జులై 3న కలెక్టరేట్ ధర్నాలో పేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బీమగాని గణేష్, ఆకిటి లింగయ్య, మహిళా సంఘం నాయకురాలు జంజిరాల ఉమాగీత సంఘం మండల అధ్యక్షులు రొట్టెల జానయ్య, సత్తయ్య, నాగయ్య, నరాల వెంకన్న, కాశిరాములు, శ్రీను, వీరయ్య, సైదులు, అంజయ్య దశరథ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైద్యుల దినోత్సవం

## -యువ టీం ఆధ్వర్యంలో డాక్టర్‌లకు సన్మానం

భువనగిరి, ప్రభాతవార్త :



అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా యువ టీం కన్వీనర్ సూదగాని రాజు ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో నిస్వార్ధంగా వైద్య సేవలు అందిస్తున్న ప్రముఖ వైద్యులు డా. విజయభార్గవ్ డా. యంపల్ల బుచ్చిఎడ్డి, డాక్టర్ కరణ్‌రెడ్డి, డా. ప్రసన్నకృష్ణ, డా. అర్జున్‌రెడ్డి, డా. ఋత్విక్ని సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ టీం తంగేళ్ళపల్లి మోహన్, కరిపే నరేష్, పోత్నక్ సన్నీ, సూదగాని హరీష్, పట్నం ప్రణయ్, దేశెట్టి సాయిచరణ్, ఎదుగని సాయికిరణ్, సాల్వేరు మహేష్, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 4 పరీక్షలు

వలిగొండ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నిర్వహిస్తున్న గ్రూప్ 4 పరీక్షలు మండల కేంద్రంలోని రెండు సెంటర్లలో శనివారం ప్రశాంతంగా ముగిసింది. శ్రీవెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 192 మంది అభ్యర్థులకు ఉదయం 36 మంది గైహాజరయ్యారు. మధ్యాహ్నం 39 మంది అభ్యర్థులు గైహాజరైయ్యారు. పవిత్రాత్మ ఉన్నత పాఠశాలలో 192 మందికి దుయం ఉదయం 33 మంది, మధ్యాహ్నం 33 మంది అభ్యర్థులు గైహాజరైయ్యారు. ప్రభుత్వ పరిక్షల నిబంధన ప్రకారం అభ్యర్థులను పరీక్షకు అనుమతించారు. ఎలాంటి సంఘటనలు చోటు సేసుకోకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యం రామన్నపేట సీఐ మోతీరాం, ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్‌లు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఐ పరీక్ష సెంటర్‌లో మౌళిక వసతులు కల్పించారో లేదో ఆరా తీశారు. అభ్యర్థులు మోబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు లేకుండా ఉండేటలు తనీకీలు చేయడం జరిగింది.

# కెసిఆర్ అనాధలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలి

## ఎమ్మార్పిఎస్ నల్లగొండ జిల్లా ఇంచార్జి బోడ సునీల్ మాదిగ

కేతేపల్లి, జులై1, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం అనాథ పిల్లలకు అనేక హామీలు ఇచ్చి ఎనమిది సంవత్సరాలు ఎనమిది నెలలు అవుతున్న ఒక్కహామీ కూడా ఇప్పటి వరకు నెరవేర్చలేదని తక్షణమే అనాథలకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేస్తూ నకిరేకల్ నియోజకవర్గం కేతేపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన అనాథల ఆరిగోస దీక్షకు ఎమ్మార్పిఎస్ కేతేపల్లి మండల అధ్యక్షులు పందిరి రమేష్ మాదిగ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మార్పిఎస్ నల్లగొండ జిల్లా ఇంచార్జి బోడ సునీల్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలకు ప్రభుత్వమే అమ్మనాన్న అవుతుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ జూన్ 23,2015లో అనాథల కోసం ప్రత్యేకంగా జిల్లాకు ఒక గురుకుల పాఠశాలను ప్రారంభిస్తామని వారికి ప్రభుత్వమే ప్రత్యేక రిజర్వేషన్లు కల్పిస్తుందని అందుకు మొట్టమొదటగా యాదగిరిగుట్టలో రెసిడెన్షియల్ స్కూల్ నిర్మించి ఆనాటి రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ ఆహ్వానించి ప్రారంభిస్తామని భరోసా ఇచ్చి నేటికి 8 సంవత్సరాలు 8నెలలు కావుస్తుంది. ఇప్పటికి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికి ఆనాటి ప్రతిపాదనలు ఏవి కూడా అమలు కాలేదు. ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదు. కావున ఇలాంటి పరిస్థితుల్లో అనాథ పిల్లలకై ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఇక ఏమాత్రం ఆలస్యం చేసిన మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో అనాథల విద్యార్థులు ఊట్కూరి నరేష్, ఎమ్మార్పిఎస్ నాయకులు మాచర్ల ప్రవీణ్ మాదిగ, ఆకారపు చంటి మాదిగ, చింత శివమణి మాదిగ,ఆకారపు నర్సింహ్మా మాదిగ, బొజ్జ శశి మాదిగ,బొజ్జ విజయ్ మాదిగ, మాచర్ల రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా వ్యాపారం అరికట్టాలి: ఎస్ఎఫ్ఐ

వలిగొండ ప్రభాతవార్త:



ప్రైవేట్ పాఠశాలల్లో తనిఖీ నిర్వహించడంలో మండల విద్యా అధికారి ఎంఈఓ శ్రీధర్ నిర్లక్ష్యం విడాలని, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి వేముల నాగరాజు అధ్యక్షతన సమావేశానికి ఆయన, ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలలు విచ్చలవిడిగా విద్యా వ్యాపారం సాగిస్తున్నారు. ఈ విద్యా వ్యాపారంని వెంటనే అరికట్టాలన్నారు. అదేవిధంగా వలిగొండ మండల కేంద్రంలో నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫామ్స్ పేరుతో వేలకు వేలు వ్యాపారంగా మార్చి పుస్తకాలు అమ్ముతున్న పరిస్థి ఉన్న ఇవన్నీ ఎంఈఓ దృష్టికి పోయిన ఎలాంటి స్పందన కూడా లేకుండా పోయింది అన్నారు. మండల కేంద్రంకి విద్యా అధికారిగా ఉన్న ఎంఈఓ ఎప్పుడూ వస్తున్నాడో, ఎప్పుడూ పోతున్నాడో కనిపించాని పరిస్థితి ఏర్పడుతుంది అన్నారు. ఎంఈఓ వెంటనే మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు తనిఖీ నిర్వహించి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులు దోపిడీ అరికట్టాలన్నారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐగా పెద్ద ఎత్తున మండల కేంద్రంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఫర్తిన్ సంజయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలను తనిఖీ చేసిన నోడల్ అధికారి వెంకటేశ్వర్లు

వలిగొండ ప్రభాతవార్త:

విద్యాశాఖ ఆదేశానుసారం డీఈఓ సూచన మేరకు ప్రైవేటు పాఠశాలలను తనిఖీ చేయడం జరుగుతుందని నోడల్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం డేంతేటా, గాయిత్రి పాఠశాలలను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో మౌళిక వసతులు పరిశీలించారు. ఫీజు వివరాలు సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని, నోట్ బుక్స్, బుక్స్, యూనిఫామ్‌స అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజులు వసూలు చేయాలని, ప్రతి ఒక వివరాలు తెలిసేటట్లు చూడాలని, లేని యేడల చర్యలు తప్పవని సూచించారు.



# పద్మశాలీలు ఐక్యమత్యంతో ముందుకెళ్లాలి

భూధాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



జిల్లాలో పద్మశాలీల రాజకీయ మనుగడ కోసం ఐక్యమత్యంతో ముందుకెళ్లి పలు చేనేత సమస్యలపై పోరాటం చేయవలసిన అవసరం వస్తుంది. చేనేత కార్మికులు తాను తయారు చేసిన వస్త్రాలు మార్కెట్ సౌకర్యం లేక చీరలు అమ్ముడుపోక అలాగే పవర్లూమ్ కార్మికులు చేతినిండా పనులేక ఇబ్బంది పడుతున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం యంత్రాంగంతో పలు సమస్యలు తీసుకెళ్లవలసిన అవసరం ఉన్నప్పటికీ జిల్లాలో పద్మశాలీల వర్గ పోరుకు కొంతమంది ప్రయత్నిస్తున్న సందర్భంలో వారందరికీ చేతుల జోడించి విన్నవిస్తూ మనమందరం ఏకమై అటు కేంద్ర ప్రభుత్వంపై ఇటు రాష్ట్ర ప్రభుత్వం పై దృష్టికి తీసుకురావాల్సిన పలు చేనేత కార్మికుల సమస్యలపైన దృష్టి సారించవలసిన అవసరం ఉందని తెలియజేస్తూ మరి కొద్ది రోజుల్లో ఎలక్షన్లు సమీపిస్తున్న సందర్భంలో ఏ ప్రభుత్వమైతే పద్మశాలీలకు మన చేనేత వర్గాలకు సంక్షేమ పథకాలు పేరుతో దృష్టి మళ్లిస్తున్నారు తప్ప శాశ్వతమైన నిర్ధేశ నిర్ధిష్టమైన ప్రణాళిక చూపించలేకపోతున్నారని, మనకు అతి ముఖ్యమైనది మార్కెట్ సౌకర్యం గనుక ప్రభుత్వాలు కల్పించినట్లైతే చేనేత పరిశ్రమ, పవర్లూమ్ పరిశ్రమ జిల్లాలో అత్యధికంగా ఉన్నటువంటి పద్మశాలీలు, చేనేత కార్మికులు రాబోయే రోజులలో మనమంతా ఏకమై పాలక పక్షాలు నాయకులు, వివిధ పార్టీల జిల్లా, రాష్ట్ర నాయకులపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని, జిల్లాలో నడి బొడ్డున పద్మశాలీల గర్జనతో పార్టీల నాయకుల మెడలు వంచకపోతే మన వైపు ఏ నాయకులు కూడా చూడరని, కనుక మనమంతా ఏకమై పద్మశాలీల గర్జన పిలుపు కొరకు పోరాడుదాం ప్రతిఘట్టిదామని యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శి అంకం పాండు తెలిపారు.

# మా వ్యవసాయ కాస్తు భూమిని దౌర్జన్యంగా లాక్కున్నారు

### స్వంత వ్యవసాయ భూమిలో అక్రమ కనీలు నాటడంపై ఆవేదన
### చిన్న ముల్కనూర్‌లోని ఈ ఘటనపై పలువురి గ్రామస్థుల మద్దతు



**చిగురుమామిడి, ప్రభాతవార్త**

మా వ్యవసాయ భూమిని దౌర్జన్యంగా లాక్కొని, అదే మా స్వంత భూమిలో హద్దులు చెరిపేసి తన వ్యవసాయ భూమిలో కలుపుకున్న వ్యక్తిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామానికి చెందిన కయ్యం లక్ష్మి, కయ్యం స్వరూప, కుటుంబ సభ్యులతో సహ ఆవేదన చెందుతున్నారు. వీరు మాట్లాడుతూ మా తాతల వంశపారంపర్యంగా (దాదాపు 50 సంవత్సరాలు) వచ్చిన రెండెకరాల వ్యవసాయ భూమిని సేద్యం చేసుకుంటున్నామని, ఈ లోగా మా వ్యవసాయ పొలం పక్కనే ఉన్న వ్యక్తి మాకు తెలపకుండా, మా అనుమతి తీసుకోకుండా దౌర్జన్యంగా మా భూమిని కొంత మేరకు లాక్కొని అతని వ్యవసాయ భూమిలో కలుపుకొని హద్దులు సైతం చెరిపివేసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న అతని తీరుపై శనివారం రోజున రోదిస్తూ విలేకరులతో, గ్రామస్థులతో, గ్రామ ప్రజాప్రతినిధులతో బాధిత మహిళా రైతులు మొర పెట్టుకున్నారు. ఈ విషయంపై పూర్తి విచారణ చేసి తమ భూమిని తమకు ఇప్పించవల్సిందిగా కలెక్టర్ గారిని, మండల రెవెన్యూ అధికారులను కోరుతున్నారు. ఈ భూమికి చెందిన సర్వహక్కులు తమకే ఉన్నాయని, ధరణి పాస్‌బుక్‌తో సహా కాస్తు, కబ్జాలో కూడా ఉన్నామని, ఈ విషయంలో దేనికైనా సిద్ధమేనని, మాకు న్యాయం జరగని యెడల ఇదే మా వ్యవసాయ భూమిలో ఆత్మహత్య చేసుకొని చనిపోతామని పురుగుల మందు డబ్బాలను చూపిస్తూ బాధను వ్యక్తం చేస్తున్నారు. ఇందులో సర్పంచ్ ముప్పిడి వెంకటనర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ పైడిపెల్లి నరేష్, నాయకులు పెసరి రాజేశం, బరిగెల సదానందం, ముప్పిడి రాజిరెడ్డి, చిరంజీవి వెంకన్న, పూదరి వేణు, కయ్యం రాజు, కయ్యం రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడు మృతిచెందడం విచారకరం

**చెన్నారావుపేట, జులై 1, ప్రభాతవార్త**

తెలంగాణ ఉద్యమకారుడు కవి, గాయకుడు అకాల మరణం చెందడం విచారకరమని బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి అన్నారు. గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ అకాల మృతిపట్ల వారు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ మేరకు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ గాయకుడు చిన్న వయసులో మరణించడం ఎంతో బాదాకరమన్నారు. అతని యొక్క ప్రతిభను గుర్తించిన ముఖ్యమంత్రి రాష్ట్ర స్థాయిలో పదవిని ఇచ్చి గుర్తింపు తెచ్చాడన్నారు. అలాంటి వ్యక్తి మరణం ఎంతో లోటన్నారు. ఈ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు జడ్పికోఆప్షన్ సభ్యులు



ఎండి.రఫి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుండె మల్లయ్య, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు టేకుల స్వామి, మండ పార్టీ ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, ఉపసర్పంచ్ కందికొండ విజయ్‌కుమార్, బర్ల దేవదాసు, కొంకటి రమేష్, కందిక సునిల్, పరకాల కొమురయ్య, నర్మెట్ట యాదగిరి, కౌడగాని రాజవీరు, కల్లెపు నర్సయ్య, కందకట్ల రాజారాం, సాదు నర్సింగరావు, ఐలయ్య, యూత్ అధ్యక్షులు నవీన్, ప్రధాన కార్యదర్శి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతున్న రాష్ట్ర ప్రభుత్వం



**నర్సంపేట, జులై 1, ప్రభాతవార్త**

ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థ లకు వత్తాసు పలుకుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోవడం లేదని పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి విమర్శించారు. శనివారం పిడిఎస్‌యు నర్సంపేట డివిజన్ ముఖ్య కార్య కర్తల సమావేశం ఆబర్ల విక్రమ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా ముందస్తు అడ్మిషన్లు జరుపుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం విస్మయం. శ్రీచైతన్య, నారాయణ, ఎస్ఆర్‌తో పాటు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన అనేక ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు అనుమతులు లేకుండా విచ్చలవిడిగా అడ్మీషన్లు నిర్వహిస్తున్నాయన్నారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను యాజమాన్యలను మోసం చేస్తున్నాయన్నారు. ఇంత యధేచ్చగా ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలో పోడి చేస్తున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి, అధికారులు ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. ఈ నెల 5న డీఈవో ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యు డివిజన్ కార్యదర్శి గుర్రం అజయ్, సహాయ కార్యదర్శి ప్రశాంత్, కోశాధికారి రవి, డివిజన్ కమిటీ సభ్యులు అజిత్, శివ, నవీన్, ప్రశాంత్, పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**దుగ్గొండి, జులై 1, ప్రభాతవార్త**



ముదిరాజ్‌లు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లబోయిన అశోక్ అన్నారు. మండలంలోని మహ్మదాపురం గ్రామంలో శనివారం ముదిరాజ్‌ల కమ్యూనిటీ హాల్ నిర్మాణ భవనంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాభోయే రోజుల్లో ముదిరాజ్‌లందరు ఐక్యమత్యంలో ముందుకు సాగుతూ హక్కుల సాధన కోసం నిరంతరం శ్రమించాలన్నారు. ముదిరాజ్ భవనాన్ని గోగుల రాణాప్రతాప్‌రెడ్డి నిర్మాణం చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, వరంగల్ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పొన్నం మొగిళి, మంద బిక్షపతి, పల్లె రమేష్, ఉపసర్పంచ్ నేదూరి రాజేందర్, బూసాని రమేష్, కృష్ణంరాజు, చొప్పరి సాంబయ్య, మేర్గు రవి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ఫలాలు బీజేపీ ఇంటింటా ప్రచారం



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

భారత ప్రధాని నరేంద్ర మోదీ తొమ్మిది సంవత్సరాలలో చేసిన అభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరిస్తూ బీజేపీ నాయకులు ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. మేరా బూత్ సబ్సే మజ్బూత్ మరియు మహా సంపర్క్‌లో భాగంగా శనివారం గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో బీజేపీ నాయకులు ఇంటింటా తిరిగి ప్రజలకు వివరించారు. అదేవిధంగా గ్రామంలోని మూడు బూత్‌లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ శేఖర్, అసెంబ్లీ కన్వినర్ మల్లారెడ్డి, జిల్లా నాయకులు దేవసానికృష్ణ, పత్తి స్వామిరాజు, గాండ్ల రాజం, పత్యం అంజనేయులు, బూత్ అధ్యక్షుడు అంజన్న, రాంరెడ్డి, సందీప్‌రెడ్డి, దేవరాజు, శంకర్, రవి, నాగరాజులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్యశాలలో డాక్టర్స్ డే




**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:**

శనివారం డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ నేత్ర వైద్యశాలలో ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్స్ డాక్టర్ విజయదేశముక్, డాక్టర్ పీ.శ్వేత, డాక్టర్ మెతుకు స్వాతి, డాక్టర్ హారిక, డాక్టర్ మైమునా మహావీష్, డాక్టర్ స్వాతిశ్రీలను కంటి దవఖానా హాస్పిటల్ మేనేజ్మెంట్ ఘనంగా సన్మానించారు. ఆసుపత్రి సిబ్బంది కూడా డాక్టర్స్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ అపర్ణ రెడ్డి, రీజినల్ హెడ్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆసుపత్రిలోని పలు విభాగాలను విక్షించి అభినందించారు. చైర్మన్ కొండ వేణు మూర్తి అభ్యర్తన మేరకు వెంటనే క్యాష్ డిపాజిట్ ఏటిఎంను మంజూరు చేశారు. ఇక ముందు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆసుపత్రికి సహకారం అందచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్, ప్రకాష్ హోల్ల, డాక్టర్ మురళిధర్ రావు, కొల అన్నారెడ్డి, క్లబ్ అధ్యక్షులు లంబు సుధాకర్‌రెడ్డి, రాగి శ్రీనివాస్, కార్యదర్శులు, క్లబ్ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం

**చెన్నారావుపేట, జులై 1, ప్రభాతవార్త**

ఐఐటిలో సీటు సాధించిన విద్యార్థి స్థానిక సిద్దార్థ గురుకులం లో శనివారం సన్మానించారు. గురుకుల విద్యాలయంలో పదో తరగతి పూర్తి చేసిన భూక్య మాయావతి అనే విద్యార్థినిని జాతీయ స్థాయి అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో ప్రతిభ చాటు కుంది. ఈ మేరకు పశ్చిమ బెంగాల్‌లోని ఖరగ్‌పూర్ యూనివర్సిటీలో ఐఐటి సీటు సాధించింది. ఈ మేరకు గురుకులం కరస్పాండెంట్ కంది గోపాల్‌రెడ్డి అట్టి విద్యార్థినిని శాలువా కప్పి సన్మానించి అభినందించారు. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. ఇదే లక్ష్యంతో ముందుకు వెళితే మరిన్ని విజయాలు సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కర్ణాకర్‌రెడ్డి, జక్కుల జగదీశ్వర్, వల్ల వేణు, పవన్‌కుమార్, విష్ణు, అర్లయ్య తదితరులు ఉన్నారు.

# సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ ప్రోగ్రాం



**ములుగు టౌన్ ప్రభాతవార్త:** శనివారం ప్రధాన నరేంద్ర మోడీ దృశ్య మాధ్యమం ద్వారా మధ్యప్రదేశ్ నుంచి సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ ప్రోగ్రామ్ ప్రారంభించారు. దాన్ని ములుగు జిల్లాలో 51 హెల్త్ వెల్నెస్ సెంటర్లలో ఆరోగ్య సిబ్బంది, ఇతర అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులు వీక్షించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య జాకారం హెల్త్ వెల్నెస్ సెంటర్ నుండి వైద్యాధికారులతో, ప్రజాప్రతినిధులతో వీక్షించడం జరిగింది. ఇందులో ఎంఎల్‌హెచ్‌పీ వల్లె దావఖాన వైద్యాధికారి డాక్టర్ అమూల్య, పిహెచ్చి వైద్యాధికారులు, జడ్పిటీసీ, ఎంపీపీ శ్రీదేవి, గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్, ఏఎన్ఎంలు, ఆశాలు వీక్షించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం రక్తమీణతకు ముఖ్య కారణమైన సికిల్ సెల్ అను వ్యాధిని నిర్మూల్మించడం, ఈ వ్యాధి ఉన్నవాళ్ళు కండరాల నొప్పులు, కీళ్ల నొప్పులు, కీళ్ల వాపులతో పాటు రక్తహీనత కలిగి ఉంటారని, ఈ సికిల్ సెల్ వ్యాధికి ప్రపంచంలో కేవలం మూడు రకాల చికిత్సలు ఉన్నాయని, అవి హైడ్రాక్సీ యూరియా, రక్త మార్పిడి, ఎముకలోని మూలగ మార్పిడి ఈ మూడు పద్ధతులు చాలా ఖరీదైనవని. చికిత్స కంటే నివారణ ముఖ్యమనే ఆలోచనతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలలో ముఖ్యంగా ఆదివాసీలలో అవగాహన, వడపోత పరిపోత పరీక్షలు నిర్వహించాలని ఆరోగ్య శాఖకు ఆదేశించారు. అందులో భాగంగా సోమవారం నుండి బుధ, శని వారాలు తప్ప మిగతా నాలుగు రోజులు పని దినాలలో మొదటగా పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు 45 బృందాలతో పరీక్షలు చేయనున్నారు. ఈ యొక్క పరీక్షలు ఆధారంగా గిరిజన జనాభాలో ఎంత శాతం సికిల్ సెల్ ఎనీమియా ఉంది అని తెలుసుకునే అవకాశం ఉందని, డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య తెలిపారు. కాబట్టి పాఠశాల ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య కోరారు.

## ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు




**ములుగు టౌన్ ప్రభాతవార్త:** శనివారం డాక్టర్స్ డే వేడుకలు ములుగు జిల్లాలోని జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో డాక్టర్ అప్పయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అధ్యక్షతన జరిగినవి. ఈ వేడుకలలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీష్, డాక్టర్ రఘు సివిల్ సర్జన్ స్పెషలిస్ట్, డాక్టర్ ప్రవీణ్‌రెడ్డి సివిల్ సర్జన్ స్పెషలిస్ట్, ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్టిఈపీ డాక్టర్ రవీందర్, ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్సిడి డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, ప్రోగ్రాం ఆఫీసర్ ఎంసిహెచ్ డాక్టర్ పవన్‌కుమార్, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి వచ్చిన వైద్యాధికారులు ఇందులో పాల్గొన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ.. వైద్యాధికారులకు సాధారణ ప్రసవాలు చేయాలని, సిజేరియన్ ప్రసవాలకై ఎవరైనా ఒత్తిడి తెచ్చిన కూడా వాటిని ప్రోత్సహించకూడదని తెలిపారు. జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన వైద్యాధికారులకు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందించడం, వారందరినీ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన డాక్టర్ జగదీష్, డాక్టర్ రఘు, డాక్టర్ ప్రవీణ్‌రెడ్డిని డాక్టర్స్‌డే సందర్భంగా వారిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ తిరుపతయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు దుర్గారావు, సంపత్‌రావు, హెచ్ఈ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 4 సర్వీసెస్ పరీక్ష




**గోవిందరావుపేట ప్రభాతవార్త:** మండలంలోని గ్రూప్ ఫోర్ సర్వీసెస్ పరీక్ష శనివారం ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 216 అభ్యర్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా 188 అభ్యర్థులు హాజరైనట్లు పరీక్షల నిర్వాహకులు, కళాశాల ప్రిన్సిపాల్ జిలకర వెంకన్న తెలిపారు. అదేవిధంగా పసర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సెంటర్‌లో 144 మంది హాజరు కావాల్సి ఉండగా 123 మంది పరీక్షకు హాజరైనట్లు మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోంది దివాకర్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పరీక్షా కేంద్రాల వదదన 144 సెక్షన్‌తో పాటు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ సిహెచ్.కరుణాకర్‌రావు తెలిపారు. మొత్తం మీద పరీక్ష ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. పరీక్ష రాసేవారికి అవసరమైన వైద్య, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించారు.

## డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లకు సన్మానం



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** మండలంలోని పస్రా గ్రామంలో సుజాత రోగనిర్ధారణ పరీక్ష కేంద్రం ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా మండల వైద్య అధికారులైన డాక్టర్ సుకుమార్, డాక్టర్ చంద్రకాంత్‌లను సుజాత రోగ నిర్ధారణ పరీక్షా కేంద్రం యజమాని కొండి భార్గవ్ డాక్టర్స్‌ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భార్గవ్ మాట్లాడుతూ.. దేవుడు మనిషికి జన్మనిస్తే డాక్టర్ రూపంలో ఉన్న దేవుడు పునర్జన్మని ఇస్తాడు అని వృత్తిలో పవిత్రమైన వృత్తిగా భావిస్తూ ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్న డాక్టర్ల రుణం ఎప్పటికి తీర్చుకోలేనిదని భార్గవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది జంపయ్య, ఆర్ఎంపి వెంకన్న, మెడికల్ షాప్ యజమాని సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సేవలు భేష్: సిఐ మండల రాజు



**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:** మండలంలోని శంకరాజుపల్లి గ్రామానికి చెందిన రమాదేవి అనే డెలివరీ మహిళకు అత్యవసరంగా ఎ పాజిటివ్ రక్తం కావాలని తెలుసుకొని ఏటూరునాగారం సామాజిక హాస్పిటల్‌కు వచ్చి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మండల రాజు మాట్లాడుతూ.. ఎవరికీ రక్తం కావాలన్న క్షణాల్లో సమాకూరుస్తున్న ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సభ్యులకు ప్రజలు రుణపడి ఉంటున్నారని, రక్తదానం మరొకరికి ప్రాణం పోస్తుంది అన్నారు. యువత సామాజిక సేవా భావం కలిగి ఉండాలని అన్నారు. బ్లడ్ డోనర్స్ ఇలాంటి సేవలు మరిన్ని చెయ్యాలని కోరారు. కార్యక్రమం అనంతరం ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సిఐ మండల రాజుని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సయ్యద్ వహీద్, పెండ్యాల ప్రభాకర్, దివ్య డిజిటల్స్ సర్వేష్, మెరుగు హరీష్, యర్రమనేని సతీష్, వద్ది నరేష్, తడక సుమన్, బండారు లక్కీ, గండపల్లి సుకేష్, నారా ప్రశాంత్, ఎండి గయస్, ఖయ్యుమ్ ఖాన్ పాల్గొన్నారు.


## డాక్టర్‌ను సన్మానించిన ఆసుపత్రి సిబ్బంది



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:** డాక్టర్స్ డే సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో డాక్టర్ గిరి బాబును సన్మానించారు. అనంతరం డాక్టర్ గిరిబాబు డాక్టర్స్ డే సందర్భంగా మండల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. కన్నాయిగూడెం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్స్ అందుబాటులో ఉంటారని అన్నారు. అలాగే జ్వరాలు బారిన పడితే మండల ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సంప్రదించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మంజుల, ల్యాబ్ అసిస్టెంట్ మల్లెల గంగాధర్, సమ్మక్క, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు జరిగే కాంగ్రెస్ జన గర్జన సభను జయప్రదం చేయండి

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ**



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన అనుచర బృందం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా జూలై 2న ఆదివారం ఖమ్మంలో నిర్వహించనున్న కాంగ్రెస్ జనగర్జన సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలోకి పొంగులేటి రాకను స్వాగతిస్తున్నామన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ముఖ్యఅతిథిగా ఖమ్మం సభకు హాజరుకానున్న నేపథ్యంలో ఈ సభకు అంచనాకు మించి జనం వచ్చే అవకాశం ఉందని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మండలం నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు హాజరయ్యి ఈ సభను విజయవంతం చేయాలని కోరారు.

# ధాన్యం కొనుగోలులో తూకం వేయడంలో రైతులకు నష్టం జరిగింది

## -న్యాయ సేవా సంస్థ కార్యదర్శి మురళీమోహన్

భువనగిరి, ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లాలో రామన్నపేట, రాజాపేట భువనగిరి మండలంలోని రైతు వేదికలలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యవసాయ న్యాయ సహాయ మరియు సలహా శిభిరాలలో పారా లీగల్ వాలంటీర్ల ద్వారా కొంతమంది రైతులు తమ వరి పంట కొనుగోలులో, తూకం వేయడంలో గ్రేడింగ్ ఇచ్చే విధానములో, కొనుగోలు చేసినను డబ్బులు చెల్లించకుండా మోసం చేశారని ఫిర్యాదు చేశారు. ఈ విధంగా జరిగే జాప్యాల వలన రైతులకు తీవ్ర అన్యాయం, నష్టం జరుగుతుందని, న్యాయ సేవా సంస్థ అభిప్రాయ పడింది. ధరఖాస్తులపై న్యాయ సేవా సంస్థ కార్యదర్శి కే.మురళీమోహన్ పరిశీలించి సంస్థకు హాజరైన రైతులు, జిల్లా సివిల్ సప్లై అధికారులను వివరాలు అడిగి,



రైతులకు సత్వర న్యాయ పరిష్కారం చూపే విధంగా నివేదిక సమర్పించాలని, ఏఈవోల హాజరుకై ఇదే నెలలో వాయిదా వేవారు. అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌లలో సేవలు అందిస్తున్న పారా లీగల్ వాలంటీర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి రైతులకు అవసరమైన న్యాయ సేవలు న్యాయ సేవా సంస్థ ద్వారా అందించడానికి కృషి చేయాలని తెలిపారు.

# రజకుల సమస్యలు పరిష్కరించిన కనిపించే దైవం కేసీఆర్

## -రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ

రాజాపేట ప్రభాతవార్త:

రజకుల సమస్యలను పరిష్కరిస్తూ అనేక సంక్షేమ పథకాలు, ఉత్తర్వులను జారీ చేస్తూ ఆదుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కనిపించే దైవమని తెలంగాణ రాష్ట్ర రజక సంఘం ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ అనానరు. శనివారం రాజాపేట శ్రీ మహాత్మా గాంధీ విగ్రహం కూడలి వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి మండలంలోని రజకులు, నాయకులు టిఆర్ఎస్ పెద్దల సమక్షంలో సట్టు తిరుమలేశ పాలాభిషేకం నిర్వహించిన సందర్భంగా మాట్లాడుతూ.. సమైక్య రాష్ట్రంలో రజకుల పరిస్థితి అద్వానంగా ఉండేదని, కులవృత్తిపై ఆధారపడ్డ వారంతా అప్పులపాలై అర్ధాకలికి కుటుంబ పోషణ కొనసాగించారని అన్నారు. కేసీఆర్ రాష్ట్రం ఏర్పాటు చేసినప్పటి నుండి రజక వృత్తిలో పెట్టుబడిదారుల నివారణకై కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న వారికి చేయూతనిచ్చారని వివరించారు. అందులో భాగంగా ప్రభుత్వ సంస్థల్లో బట్టలు ఉతికే పని రజకులకే ఇవ్వాలని, ఉత్తర్వులు జారీ చేసి రజకుల జీవితాల్లో వెలుగు నింపారని చెప్పారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రజకులు సామాజికంగా, ఆర్థికంగా, విద్యా, ఉద్యోగ పరంగా చాలా వెనుకబడి ఉన్నారని, వృత్తిపరంగా రజకులు అన్ని ప్రజలకు సేవలు అందిస్తున్నారని, తెలంగాణలోని రజకులు ఆర్థికంగా బలోపేతానికై ప్రభుత్వ సంస్థల్లో బట్టలుతికే పని పెట్టుబడిదారులకు కాంట్రాక్టర్లకు కాకుండా రజక సొసైటీకి ఇవ్వాలని సీఎం కేసీఆర్ నిర్ణయించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ప్రభుత్వ



రెసిడెన్షియల్ స్కూల్స్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలో స్పోర్ట్స్ హాస్టల్స్ రాష్ట్ర జిల్లా హెడ్ క్వార్టర్లలో రాష్ట్రంలో ఉన్న దేవాలయాలలో టూరిజం కార్పొరేషన్ డిపార్ట్మెంట్‌లో, హరిత, కాకతీయ గెస్ట్ హౌసలలో, రోడ్డు భవనాల గెస్ట్ హౌస్‌లో, పోలీసు డిపార్ట్మెంట్లు, బెటాలియన్లలో, ప్రభుత్వ ఆసుపత్రులలో, ఆర్టీసీలో మినిస్టర్స్ ఆఫ్ వాటర్స్‌లతో బట్టలు ఉతికే పనిని రజక సొసైటీలకు మాత్రమే కేటాయించే విధంగా బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం ఉత్తర్వులు జారీ చేశారని, అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రజకులు రుణపడి ఉంటారని, మేలు మరవలేనిదని సట్టు తిరుమలేశ అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిరాజు, వెంకటయ్య, మొగిలి ఇస్తారి, ఎస్.సిద్ధులు, జూపల్లి రాములు, వరిమడ్ల రాజయ్య, కాలపెల్లి పోచయ్య, వెంకటపురం, రాజు, సింగారం కనకయ్య, జాల నరసింహులు, నమిలే బాలకృష్ణ, ఐరన్ పరుశురాం, మదర్ డైరీ డైరెక్టర్ రామ్‌రెడ్డి, ఎర్రగోకుల యశ్వంత్, రజక కులస్తులు, పెద్దలు పాల్గొన్నారు.

# మాంటిసోరి స్కూలు ఆకస్మిక తనిఖీ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేటలోని మాంటిసోరి హై స్కూల్‌ను రఘునాథపురం స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గాయం బాల్‌రెడ్డి, రాజాపేట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బృందం శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. పుస్తకాల విక్రయము, అధిక ఫీజులు ఇతర అంశాలపై జిల్లా విద్యాధికారికి ఫిర్యాదులు రావడంతో తనిఖీలు నిర్వహించి పూర్తి వివరాలను అందజేశారు. పాఠశాల సమీపంలోని ఓ గదిలో పుస్తకాల విక్రమయము చేస్తున్నారని, నోటీస్ బోర్డుపై అత్యధిక ఫీజుల పట్టిక ఏర్పాటు, లీడ్ విద్యా విధానం అమలుపై ఇతర అంశాలపై డిఈఓకు తనిఖీ బృందం తెలియజేశారు. పుస్తకాల విక్రయం చేసిన, నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటే చర్యలు తప్పవని వారు తెలిపారు. పాఠశాల తనిఖీ సమయంలో ప్రధానోపాధ్యాయురాలు తనిఖీ బృందానికి తప్పుదోవ పట్టించే విధంగా నోటీసు బోర్డుపై ఉన్న ఫీజుల లిస్టును తొలగించడం, పుస్తకాలను గదిలో పెట్టి విక్రయించడం విషయాలపై జాగ్రత్త పడడం చేశారు. పిల్లల తల్లిదండ్రులు పూర్తి ఆధారాలు, వివరాలతో మరోసారి ఫిర్యాదు చేయనున్నట్లు, చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేయనున్నట్లు హెచ్చరించారు.

# రాజాపేటలో బీజేపీ ఇంటింటి ప్రచారం

రాజాపేట ప్రభాతవార్త:



మహాజన్ సంపర్క్ యోజనలో భాగంగా బూత్ నెంబర్ 99లో శనివారం ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి భువనగిరి జిల్లా నాయకులు సుర్వి శ్రీనివాస్ గౌడ్ గడపగడపకు వెల్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాయితి బాల్‌రెడ్డి, ఓబీసీ మోర్చా చలమన పల్లి లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ గౌడ్, బూత్ అధ్యక్షులు బిర్రు సురేష్, చిగుళ్ల బీరయ్య, కాసోజు సంపత్‌కుమార్, హరికృష్ణ, సాధనమైన శంకర్, ఎక్కలదేవి శ్రీహరి, కొన్నె విజయ్, బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే రాష్ట్రం అభివృద్ధి

మోటకొండూరు ప్రభాతవార్త:



మండల కేంద్రంలో బీజేపీ మహా సంపర్క్ అభియాన్ శనివారం ఇంటింటి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర నాయకులు పన్నల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. బీజేపీతోనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని, రాబోయ్యే ఎన్నికల్లో బీజేపీ గెలుపు తద్యమని మండల బీజేపీ పార్టీ శ్రేణులు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పిసారి తిరుమల్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్, మండల కార్యదర్శి గాజుల బాలరాజు, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు అనంతల పాండురంగా రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు గడ్డం రమేష్, బూత్ అధ్యక్షులు రేగు మల్లేష్, కొత్తపేట స్వామి, కొత్తపెల్లి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

మోటకొండూరు ప్రభాతవార్త:



ప్రభుత్వ విఫ్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో మండల కేంద్రానికి చెందిన మంత్రి నర్సయ్యకు రూ.60వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి.బురాన్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ గంధమల్ల మధు, భూమాండ్ల బీరయ్య, బాల్ద సిద్ధులు, భూమాండ్ల శ్రీశైలం, మంత్రి బీరయయ, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పడాల

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



ఆత్మకూరులో అనారోగ్యంతో మరణించిన మాండ్ర రోశయ్య కుటుంబ సభ్యులను శనివారం ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ పరామర్శించి, ఎల్లప్పుడూ వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని మనోధైర్యాన్ని నింపి ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి నాతి బిక్షపతి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బండారి సత్యనారాయణ, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు బండి ఉప్పలయ్య గౌడ్, సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ గాడిపల్లి ఉదయ్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మజ్జిగ నరేష్, బూత్ అధ్యక్షులు లింగం, నరసింహారెడ్డి, కందుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధల అరగోస దీక్ష

తిరుమలగిరి 01 ప్రభాతవార్త



తిరుమలగిరి మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనాథ పిల్లలతో అనాథల అరగోస పేరుతో శనివారం దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ కందుకూరి సోమన్న మాట్లాడుతూ రాష్ట్రంలో తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలకు ప్రభుత్వమే అమ్మనాన్న అవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ 23 జూన్ 2015లో అనాథలకు ప్రత్యేకంగా జిల్లాకు ఒక గురులకు పాఠశాలను ప్రారంభిస్తామని ప్రభుత్వమే ప్రత్యేక రిజర్వేషన్లు కల్పిస్తుందని మొట్ట మొదటిగా యాదగిరిగుట్టలో రెసిడెన్షియల్ స్కూల్ నిర్మించి ఆనాటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీని ఆహ్వానించి ప్రారంభిస్తామని భరోసా ఇచ్చి నేటికి 8 సంవత్సరాల 8 రోజులు కావస్తున్న ఇచ్చిన హామీని అమలుకు నోచుకోలేదని చెప్పారు. 8 జనవరి 2022న రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి నాయకత్వంలో మంత్రి వర్గ ఉప సంఘం తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలకు స్మార్ట్ కార్డులు అందజేస్తామని వారికి కుల ఆదాయ ఏలాంటి ధృవపత్రాలు అవసరం లేదని కేజీ టు పీజీ వరకు ఉచిత విద్యను గురుకుల పాఠశాలలో ఇంటిగ్రేడ్ క్యాంపస్‌లో ఏర్పాటు చేస్తామని అనాథ పిల్లల సంక్షేమానికి ప్రత్యేక చట్టం తెస్తామని మంత్రి వర్గ ఉప సంఘం సిఫారసును కెసిఆర్ ప్రకటించారని తెలిపారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మంత్రి వర్గ ఉప సంఘం ప్రతిపాదనలు అవేమి అమలు కాలేదన్నారు. అనాథ పిల్లలకై ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు కందుకూరి శ్రీను, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు వెంకన్న, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ప్రశాంత్, మల్లయ్య, లక్ష్మయ్య, అనుదీప్, సాయి, ధీరాజ్, అవినాష్, ప్రభుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు

గుర్రంపోడ్, జులై1, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండలం పాల్వాయి, పిట్టలగూడెం, గ్రామాలలో ఉపపశువైద్యశాల మంజూరు చేయాలని మంత్రిని కోరగా తెలంగాణ పశుసంవర్ధకశాఖ మాత్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ సానుకూలంగా స్పందించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కడారి అంజయ్య యాదవ్, నల్లగొండ జిల్లా ఎంపిపిల ఫోరం అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు బాబురావు నాయక్, సీనియర్ నాయకులు ఎల్.ఎన్.రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు వెలుగు రవి, ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్స్ కల్పించాలి

రామన్నపేట, జూలై1 ప్రభాతవార్త



వికలాంగులకు నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్స్ కల్పించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపెందర్ కోరారు. ఈ నెల 10న తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శనివారం మండలంలోని నీర్నెంల గ్రామంలో పోస్టర్ ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ వికలాంగులకు సామాజిక భద్రత పెన్షన్ పెంచాలని, వరి ప్రతీ కుటుంబానికి అంత్యోదయ కార్డుల ద్వారా 35కిలోల చొప్పున బియ్యం అందించాలని డిమాండ్ చేశారు. వికలాంగుల ప్రతీ కుటుంబానికి కరెంటు 250 యూనిట్ల వరకు ఉచితంగా సరఫరా చేయాలని, నిరుద్యోగులకు బ్యాక్‌లాగ్ పోస్టులలో అవకాశం కల్పించాలని, అలాగు నిరుద్యోగులకు 3016 రూపాయలను నిరుద్యోగభృతి అందించాలన్నారు. ఈ నెల 3న ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వికలాంగుల కుటుంబాలకు ఇండ్లస్థలాలు ఇచ్చి వాటిలో డబుల్ బెడ్‌రూం కట్టివ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు జిల్లా వ్యాప్తంగా ఉన్న వికలాంగులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

వేములపల్లి, జూలై 1 ప్రభాతవార్త




మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం ఎంపిపి పుట్టల సునీతకృపయయ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. సమావేశంలో వివిధశాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. వివిధశాఖల మండల స్థాయి అధికారులు సమావేశానికి హాజరు కాకుండా తమ కింది స్థాయి అధికారులను సర్వసభ్య సమావేశానికి పంపించడంపట్ల ఎంపిపి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసం నిర్వహిస్తున్న మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు గైర్హాజరు కావడం సరైంది కాదన్నారు. ఇకపై సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులపై ఉన్నతస్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధనిశశిధర్ రెడ్డి, ఇంచార్జి ఎంపిడిఓ నరేందర్ రెడ్డి, ఎంపిటిసిలు నంద్యాల శ్రీరాంరెడ్డి, చల్లబట్ల చైతన్య, సర్పంచులు చెరుకుపల్లి కృష్ణవేణి, దేశిరెడ్డి లక్ష్మీ, అనిరెడ్డి నాగలక్ష్మీతోపాటు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జులై 3న కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలి

వేములపల్లి, జులై 1 ప్రభాతవార్త



అర్హులైన పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం, స్వంత స్థలం ఉన్న ప్రతి ఒక్కరి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయానలి ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి, వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధని అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 3వ తారీఖున నల్లగొండ కలెక్టరేట్ ఎదుట అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగే ధర్నాలో పార్టీలకతీతంగా సొంత ఇండ్లులేని ప్రజలందరూ పాల్గొనాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలను గుర్తించి ఇంటి స్థలాలు ఇచ్చి వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టాలు ఉన్న ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్రూం ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. స్వంత స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణానికి అవసరమైన రూ.5లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పేద ప్రజల ఇండ్ల సమస్యను పరిష్కరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేయాలని కోరారు. ఈసమావేశంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు, స్థానిక ఎంపిటిసి చల్లబొట్ల చైతన్య, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పతాని శ్రీను, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్ట సంపత్, గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పుట్ట రేణయ్య, నాయకులు వడ్డెగాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

## హలో మాదిగ,చలో దేవరకొండ

చందంపేట,1జులై,ప్రభాతవార్త:



జులై 7న దేవరకొండ నియోజకవర్గ సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పిఎస్ టీఎస్ చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులుమాదిగ అన్నారు. దీనికి సంబందించి పోలేపల్లి ఎక్స్ రోడ్‌లో శనివారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పిఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ రాజకీయ చైతన్యమైనటువంటి మాదిగ జాతి ఏకమైతే వర్గీకరణ అంశంపట్ల నిర్లక్ష్యం వహిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించడం ఖాయమని అన్నారు.బిజెపి ప్రభుత్వం తక్షణమే ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు.మాదిగజాతి ముద్దుబిడ్డలు ఊరు ఊరునా అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు మద్దిమడుగు రవి, జిల్లా కార్యదర్శి దర్శనం శివ,ఎర్ర విజయ్‌కుమార్, ముత్తయ్య, బాబొజి అనిల్,సిద్దార్థ, సురేష్,వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గ్రూప్-4 పరీక్షలు

తిరుమలగిరి 01 ప్రభాతవార్త



తిరుమలగిరి మండల కేంద్రంలో ప్రశాంతంగా గ్రూప్-4 పరీక్షలు నిర్వహించారు. టిఎస్‌పిఎస్‌సి గ్రూప్-4 పరీక్ష మున్సిపాల్టీ కేంద్రంలోని ఫాతిమా స్కూల్, అనంతారం మోడల్ స్కూల్ రెండు కేంద్రాలలో పరీక్షలు నిర్వహించారు. ఫాతిమా హైస్కూల్లో 240 మందికి 199 మంది అభ్యర్థులు హాజరుకాగా 41 మంది గైర్హాజరయ్యారు. అనంతారం మోడల్ స్కూల్లో 384 మందికి గాను 256 మంది పరీక్షకు హాజరు కాగా 98 మంది గైర్హాజరయ్యారని పరీక్షల కేంద్రం సూపరిండెంట్ వేముల బాలరాజు తెలిపారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్లకు సన్మానం

తిరుమలగిరి 01 ప్రభాతవార్త



డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డా.మురళీధర్, అనిల్‌కుమార్, రమేష్, సురేష్‌కుమాక్ మరియు గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు రామచంద్రన్‌గౌడ్, గిరిగౌడ్, సుందరంతో పాటు గ్రామీణ వైద్యులకు శనివారం సన్మానం చేశారు. మరియు తొండ గ్రామంలో గ్రామీణ వైద్యులు మహేందర్, సోమనారాయణ, సంపత్, లింగయ్యలను శాలువాతో ఘనంగా సన్మానించారు. డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు పద్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి సురేష్‌కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు రామచంద్రన్‌గౌడ్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, కృష్ణమాచారి, వెంకటరెడ్డి, డా.మురళీధర్, అనిల్‌కుమార్, గిరిగౌడ్, సుందరం, రమేష్, తొండ సర్పంచ్ శాతవాహనరావు, ఆరోగ్య సిబ్బంది, గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# చెస్ క్రీడాకారులు జీవితంలో ఉన్నతమైన శిఖరాలు అధిరోహిస్తారు

**- ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్న కృష్ణ**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని వైశ్య భవన్‌లో విశ్వనాధ్ చెస్ అకాడమీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన చెస్ చాంపియన్ షిప్ పోటీలను శనివారం ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ కన్న కృష్ణ, తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్, అడ్వకేట్ సాధవేని వినయ్, కొమరవేళ్ళి వెంకటేషం, సతీష్‌లు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కన్న కృష్ణ మాట్లాడుతూ.. చెస్ అనేది మెదడుకు పని చెప్పే ఆట అని, మనం శరీరక శ్రమతో ఆడే ఆటలతో సమానంగా ఈ చెస్ కూడా అంతే ప్రాముఖ్యతతో కూడిందని ఇతర ఆటలతో శారీరక కష్టం ఉంటే చెస్ మాత్రం మేధస్సుతో ఆలోచన చేసి విజయం సాధించాలని, చెస్ ఆడిన ప్రతి ఆటగాడు జీవితంలో ఉన్నతమైన శిఖరాలను చేరుకోగలడని వారు అన్నారు. ఈ చెస్ చాంపియన్ షిప్ గతంలో కూడా ఈ వైశ్య భవనం వేదికగా నిలిచిందని, క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించడంలో ఆర్యవైశ్య మహాసభ కానీ, వైశ్య భవనం కానీ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని వారు ఇందులో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికి అభినందనలు తెలుపుతున్నామని అన్నారు. అనంతరం గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ.. చెస్ ఆట అనేది విద్యార్థులకు, యువకులకు భవిష్యత్తులో వారు ఎంచుకున్న మార్గాలలో విజయాలు సాధించడం కోసం ఎంతగానో ఉపయోగ పడుతుందని, మారుతున్న కాలానికి అనుగుణంగా ఎత్తుకు పై ఎత్తులు వేసే ఈ చెస్ ఆటలో పాల్గొన్న ప్రతి ఒక్కరు విజయం సాధించాలని, అలాగే విజయం దక్కని విద్యార్థులు కూడా నిరాశ పడకుండా భవిష్యత్తులో విజయం సాధించే దిశగా ప్రయత్నం చేయాలని, ఒక ఓటమి మరో గెలుపుకు నాందిగా భావించి జీవితంలో పైకి ఎదగాలని వారు అన్నారు.

# కాంగ్రెస్ పాలన జీవోలు, హామీలు, కాగితాలకే పరిమితం కాదా

**- మీ కాలంలో కరెంట్ కష్టాలు, రైతు ఆత్మహత్యలు మరిచారా**

**- మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డిని ప్రశ్నించిన ఎంపిపి కొత్త వినీత**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** ఎన్నికలు సమీపిస్తున్న వేళ, మీ రాజకీయ ఉనికిని చాటుకోవటానికి హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్‌ను విమర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి ఖబర్దార్ అంటూ చిగురుమామిడి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం రోజున ఏర్పాటు చేసిన ప్రత్యేక విలేకరుల సమావేశంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి ధ్వజమెత్తారు. వీరు మాట్లాడుతూ నియోజక వర్గం పరిధిలోని గ్రామాల్లో నిరంతరం జరుగుతున్న అభివృద్ధిని చూసే కదా రెండు సార్లు బారీ మెజారిటీతో ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌ను గెలిపించింది మీ కళ్ళకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యుత్ కోతలతో ఎంత మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొని మరణించారో మరిచారా ? యూరియా, విత్తనాల కోసం చెప్పులు క్యూలైన్‌లో ఉంచిన దృశ్యాలు మరిచారా ? ఆసరా ఫించన్‌లు అందించి ఎంత మంది కుటుంబాల్లో వెలుగులు నింపారో మరిచారా ? సాగునీటి కష్టాలకు చూపిన పరిష్కార మార్గాలు మరిచారా ? ప్రభుత్వ పాఠశాలల్లో వసుతులు లేక విద్యకు ఎంత మంది దూరం అయ్యారో మరిచారా ? గౌరవెళ్ళి ప్రాజెక్టుకు శంకుస్థాపనలు, శిలాఫలకాలు వేసి చేతులు దులుపుకున్నది మరిచారా ? మీ హయాంలో ఆగిన పరిపాలన మా హయాంలో జరుగుతున్న అభివృద్ధి మీ కండ్లకు కనిపించడం లేదా ? అని అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డిని ప్రశ్నించారు. ముచ్చటగా మూడోసారి హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌ను గెలిపిస్తారని, ప్రతిపక్ష పార్టీలు ఎన్ని విమర్శలు, కుట్రలు చేసిన సతీష్‌కుమార్ గెలుపు తథ్యం అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీలు మిట్టపల్లి మల్లేశం, పెసరి జమున-రాజేశం, కొత్తూరు సంధ్య-రమేష్, మెడబోయిన తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం ఆరోగ్య రాష్ట్రంగా తయారు అవుతుంది

**- జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** తెలంగాణలోని అన్ని ప్రభుత్వం ఆసుపత్రులో కార్పొరేట్ తరహా వైద్య సేవలు అందుతున్నాయని జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆరోగ్య రాష్ట్రంగా తయారు అవుతుందని అన్నారు. హైదరాబాద్ వీడియోకాన్ఫరెన్స్‌లో పెద్దూర్ శివారులో నిర్మించిన రేడియాలజీ హబ్ వర్చువల్ కాన్ఫరెన్స్‌లో ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ సిఎం కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఆరోగ్య తెలంగాణ తయారు అవుతుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులో కార్పొరేట్ తరహా వైద్య సేవలు అందుతున్నాయని అన్నారు.మంత్రి కేటిఆర్ కృషితో జిల్లాకు మెడికల్ కాలేజి నిర్మించుకొవడం జరిగిందని అన్నారు.టీ హబ్‌లో ఉచిత రక్త ముత్ర మరియి ఇతర 57 రకాల పరీక్షల నుండి 134 పరీక్షల వరకు పెంచడం జరిగిందన్నారు. జిల్లా ఆసుపత్రులోనే వైద్యం అదునాత వైద్య పరికరాలను తెప్పించి కార్పోరేట్ హస్పిటల్ స్థాయిలో వైద్య సేవలు అందేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జిల్లా ప్రధాన ఆసుపత్రిలో సిటి స్కాన్, మొబైల్ ఎక్స్‌రే,పిడియాట్రిక్స్ వెంటిలేటర్స్ నియోనాటల్ వెంటిలెటర్స్,ఆప్తాలిక్ మైక్రో స్కోప్,టిపా, స్కాన్, అల్ట్రా సౌండ్ స్కాన్,టుడి ఎకో ఫీటల్ డాప్లర్,ఆక్సిజన్,కాన్సంట్రేటర్స్,వర్టికల్ అటో క్లేవ్ మిషన్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. గ్రామలల్లో అదునాతన వైద్య సదుపాయలు అందేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వసతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లా ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆరోగ్యం,సంక్షమం ద్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యధికారి సుమాన్‌మోహన్ రావు, సూపరిండెంట్ మురళిదర్ రావు, టీ డయాగ్నొస్టిక్ ఇంచార్జి రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో వేటగాళ్ల ఉచ్చులు

**- వన్యప్రాణులకు ప్రాణహాని - పట్టించుకోని అటవీఅధికారులు**

**- యధేచ్ఛగా వన్యాప్రాణుల వేట**



**కోనరావుపేట,ప్రభాతవార్త:** పల్లెల్లో వేటగాళ్లు వన్యప్రాణుల కోసం ఉచ్చులను బిగిస్తున్నారు. ప్రతి నిత్యం పల్లెల్లో వేటగాళ్లు వన్యప్రాణులను వేటాడి సంహరిస్తున్నారు. పంట పొలాలు, గ్రామ శివారుల్లో వలలు, ఊర్లు, బిగిచ్చి, వన్యప్రాణాలను వేంటాడుతున్నారు. దీంతో వేటగాళ్ల ఉచ్చులకు చిక్కిన వన్యప్రాణులు ప్రాణాలు వదులుతున్నారు. వేటగాళ్ల ఉచ్చు నుంచి అటవీ జంతువులను కాపాడాల్సిన అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకున్న సంఘటనలు కనిపించడం లేదు. కోనరావుపేట మండలం సుద్దాల,మంగళ్లపల్లితో పాటు సరిహద్దు గ్రామమైనా మారుపాక గ్రామాల్లో నిత్యం వేటగాళ్లు వలలు, ఉచ్చులు ఏర్పాటు చేస్తున్నారు. వేటగాళ్ల ఉచ్చులో కుందేళ్లు, నెమళ్లు, బురక పిట్టలు, కంజు పిట్టలు చిక్కుకుంటున్నాయి. వీటిని సంరక్షించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో వేటగాళ్ల అగడాలు రోజు రోజు మితిమిరి పోతున్నాయి. ప్రతి రోజు ఈ గ్రామాల్లో వలలు ఏర్పాటు చేసి, వన్యప్రాణులను బలితీసుకుంటున్నారు. వాటిని చంపి సమీపంలో ఉన్న వేములవాడ, సిరిసిల్ల పట్టణాల్లో విక్రయించి, సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికైనా అటవీ అధికారులు స్పందించి, వన్యప్రాణుల సంరక్షించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందనీ వన్యప్రాణుల ప్రేమికులు కోరుతున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ - 4 పరీక్షలు

**- పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఏసిపి వెంకట్ రెడ్డి**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** శనివారం రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన గ్రూప్ - 4 పరీక్షలు జమ్మికుంటలో 10 సెంటర్లలో నిర్వహించగా అభ్యర్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాశారు. జమ్మికుంటలో ఏర్పాటు చేసిన 10 పరీక్ష కేంద్రాలలో 3355 మందికి ఇక్కడ సెంటర్ పడగా కేవలం 2419 మంది అభ్యర్థులు పరీక్షకు హజరయ్యారు. 936 మంది పరీక్షకు గైరాజరయ్యారు. 10 సెంటర్లలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను హుజురాబాద్ ఏసిపి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణ సిఐ బర్పాటి రమేష్ పర్యవేక్షణలో ఇల్లందకుంట ఎస్ఐ తోట తిరుపతి, వీణవంక ఎస్ఐ శేఖర్ రెడ్డి జమ్మికుంట ఎస్ఐ మహమ్మద్ యూనిస్ ఖాన్ బందోబస్తు నిర్వహిస్తూ పరీక్షలను ప్రశాంతంగా రాయడానికి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్షలు రాశారు. బందోబస్తుకు జమ్మికుంట ఎక్సైజ్ పోలీసులు కూడా తమ సేవలను అందించారు.

# జూన్ నెలలో 116 శాతం ఉత్పత్తి సాధించిన రామగుండం 3 ఏరియా



**రామగిరి-ప్రభాతవార్త:** రామగుండం 3 ఏరియా జూన్ నెలలో 3.7 లక్షల టన్నులకు గాను 4.28 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 116 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించిందని జిఎం ఎన్.సుధాకర్ రావు తెలిపారు.ఈ సంధర్భంగా జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ ఓసి 1 నుండి 139 శాతం ఓసిపి2 నుండి 86 శాతం బొగ్గు ఉత్పత్తి జరిగిందన్నారు.మొదటి త్రైమాసికం ఏప్రిల్ నుండి జూన్ వరకు ఆర్జి3 ఏరియా 101 శాతం ఉత్పత్తి సాధించిందని మట్టి తొలగింపు జూన్ నెలలో 71 శాతం,మూడు నెలలలో 66 శాతం సాధించిందన్నారు.ఓసిపి1 సిహెచ్‌పి నుండి జూన్ లో 6.62 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని,ఉత్పాదకత ఓసి1 12.25,ఓసిటు 5.32 సాధించగా ఏరియా మొత్తం మీద 8.96 ఓయమ్మెస్ సాధించిందన్నారు.ఇందుకు సహకరించిన కార్మికులకు,కార్మిక నాయకులకు అధికారులకు సూపర్వైజర్లకు దన్యవాదాలు తెలిపారు.జిఎం ఏపిఏ కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ గనిలో జూన్ నెలలో 1.43 లక్షల టన్నులకు గాను 1 లక్ష టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగి 70 శాతం సాధించిందన్నారు.రాబోయె రోజుల్లో అండర్ గ్రౌండ్ కు సంబందించిన అన్ని టెక్నాలజీలు ఏఎల్పీలో అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ సమావేశంలో ఏరియా ఇంజనీర్ ఎలీషా,పిఓ ఓసి1 రాధాకృష్ణ, పిఓ ఓసిటు నరెందర్, ఏజిఎం ఫైనాన్స్ శ్రీనివాసులు, చంద్రశేఖర్, పద్మరాజు, రవీందర్ రెడ్డి, మారుతి పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసిన వ్యక్తి అరెస్ట్

**- సిరిసిల్ల డీఎస్పీ విశ్వప్రసాద్ - రెచ్చగొట్టె పోస్టులు చేస్తే కఠిన చర్యలు**



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా సామాజిక మాధ్యమాలలో ప్రచారం కాని, పోస్ట్ కాని చేయడం జరిగితే కఠిన చర్యలు తప్పవని సిరిసిల్ల డిఎస్పీ విశ్వప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గంభీరావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో మహిళల మనోభావాలను దెబ్బతీసే విధంగా పోస్ట్ పెట్టిన వ్యక్తి పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. మండలంలోని మహిళలను అవమానించే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఇరు వర్గాల మధ్య గొడువలు సృష్టించే విధంగా క్రియేట్ చేసిన విడియో సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన మండల కేంద్రానికి చెందిన అబ్దుల్‌ఖాన్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి, మొబైల్‌ఫోన్ సీజ్ చేసి రిమాండ్‌కి తరలించడం జరిగిందని పేర్కొన్నారు. ఇతరుల మనోభావాల రెచ్చగొట్టే విధంగా సామాజిక మాధ్యమంలో ఏలాంటి పోస్టులు చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. విడియోలు, మెసేజ్‌లు కానీ వాట్సప్ గ్రూప్‌ల్లో పోస్టు చేసిన వ్యక్తుల మీద గ్రూప్ అడ్మిన్‌ల మీద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.